అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 13 ఏప్రిల్ 2023

ఉష్ణోగ్రతలు
గరిష్ఠ 40.5 కనిష్ఠ 22.4

వెంకటయ్య మృతదేహానికి నివాళులు



నవతెలంగాణ-చౌటుప్పల్

కమ్యూనిస్టు సీనియర్ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు బొమ్మగాని వెంకటయ్య మంగళవారం రాత్రి హైదరాబాద్‌లోని తన కుమారుని స్వగృహంలో మరణించారు. ఆయన మృతదేహాన్ని బుధవారం హైదరాబాద్ నుండి సూర్యాపేటకు తరలిస్తుండగా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో కొద్దిసేపు ఆపారు. ఆయన మృతదేహంపై సీపీఐ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని నాగభూషణం, బొంగు జంగయ్యగౌడ్, ఉడుత రామలింగం, కొండూరు వెంకటేశ్, రొండి నర్సింహా, నీల బిక్షపతి, వర్కాల రవి, ఎస్ఎ.రహమాన్, అంజయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

- బిక్షా నాయక్ వర్ధంతి సభలో జూలకంటి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదల పక్షాన పోరాడేది ఒక ఎర్రజెండానేనని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో మూడవత్ బిక్షానాయక్ 44 వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షా నాయక్ చిత్రపటానికి పూలమాలాలులేసి నివాళులర్పించారు. అనంతరం జూలకంటి మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించి వారు గుడిసెలు వేసుకొని జీవించే విధంగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. రిక్షా కార్మికుడిగా పనిచేస్తూనే కుటుంబం కంటే ప్రజాసేవకే ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చేవాడని ఆయన సేవలను కొనియాడారు. చింతపల్లి శివారులో పేదల గుడిసెలు తీసేస్తున్నారని సమాచారం అందడంతో దానిని అడ్డుకునేందుకు వెళ్లిన బిక్షానాయక్‌ను భూస్వామ్య గుండాలు హత్య చేశారని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని పేదల పక్షాన పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం బలమైన పోరాటాలు చేసినప్పుడే అమరవీరులకు నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, పెన్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, పట్టణ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, జిల్లా నాయకులు పాదూరి శశిధర్‌రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడాల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి గోవర్ధని, గాదె పద్మ, గుణగంటి రామచంద్ర, కోడిరెక్క మల్లయ్య, దేవయ్య, కుటుంబ సభ్యులు హామ్లి కుమారుడు మూడవత్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దుతా

- నెల రోజులలో బ్రిడ్జిల నిర్మాణం పూర్తి కావాలని ఆదేశం
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట పట్టణాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చి దిద్దడమే లక్ష్యంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బుధవారం పట్టణంలోని 15 వ వార్డ్,34 వార్డులలో ప్రజల రాకపోకల సౌకర్యార్థం మూసీ, నాలా కాలువలపై రూ.54 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన కల్వర్ట్ బ్రిడ్జిలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.పార్టీలకు అతీతమైన అభివృద్ధినే ఎజెండాగా బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో పట్టణంలో సాగుతున్న అభివృద్ధి పనులలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.2014 కు ముందు ప్రస్తుతం సూర్యాపేటలో ఉన్న పరిస్థితులపై ప్రజలు ఆలోచించాలని కోరారు. సూర్యాపేటను నందనవనంగా మార్చడమే తన లక్ష్యమన్నారు.శంకుస్థాపన చేసిన బ్రిడ్జిలను నెల రోజులు లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.పట్టణాలకు నూతన హంగులు వస్తున్నాయన్నారు.కాలనీల్లో కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యమాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన మంత్రితో సెల్ఫీ దిగడానికి స్థానిక మహిళలు పోటీ పడ్డారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన పెరుమాళ్ల అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి,వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్లు ఎలిమినేటి అభయ్, మడిపల్లి విక్రమ్, భరత్‌మహాజన్, జ్యోతికర్నాకర్, రంగినేని లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, రాష్ట్ర కార్యదర్శి వైవీ, రాష్ట్ర నేతలు ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూ పంపిణీ జరగాలి

- నాగయ్య వర్ధంతిలో సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ -నల్లగొండరూరల్

పేదలకు భూములు పంపిణీ చేయడం ద్వారానే ఆర్థికంగా బలోపేతం అవుతారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం కనగల్లు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వేముల నాగయ్య 7వ వర్ధంతి సందర్భంగా స్థూపం దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి నుండే కమ్యూనిస్టు భావాలవైపు ఆకర్షితుడైన నాగయ్య పాలేరుల జీతాలు పెరగాలని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కూలి రేట్లు పెంచాలని, భూముల పంచాలని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ కోసం జరిగిన పోరాటంలో చురుకుగా పాల్గొని ప్రజలను సమీకరించారని తెలిపారు. గీత కార్మికుల, వ్యవసాయ కార్మికుల కోసం హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. వారి స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలలో ప్రజలు పాల్గొనడమే వారికి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, మండల సహాయ కార్యదర్శి కానుగు లింగస్వామి, నాయకులు పోలే సత్యనారాయణ, నెలగొందారాసి లింగయ్య, అక్రమ్, సుల్తానా, లక్ష్మమ్మ, రాంబాబు, కుటుంబ సభ్యులు వేముల సాయమ్మ, రమేష్ పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో ..
బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం

- మునుగోడు గడ్డ గులాబీ అడ్డా
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, గులాబీ జెండా ఎగురుతుందని, కేసీఆరే ముఖ్యమంత్రి అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 8,9,10 వార్డుల్లో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. లక్కారం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మునుగోడు ఉప ఎన్నికలో ఇచ్చిన హామీలను అన్నింటిని పరిష్కారం చేస్తామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి సహకారంతో నిధులు తీసుకువచ్చి మునుగోడు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి మునుగోడు ప్రాంతాన్ని దత్తత తీసుకున్నారని, ఇందులో భాగంగానే 20 కోట్ల రూపాయలు మంజూరుచేశారని, మరో 50 కోట్ల రూపాయలు మంజూరుచేయనున్నట్టు తెలిపారు. ఈ నిధులతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణ పనులు, ఇతర సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. మునుగోడు గడ్డ గులాబీ అడ్డ అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో ఛైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్లు దండ హిమబిందుఅరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాశం సంజయ్‌బాబు, ఎమ్‌డి.ఖయ్యుమ్‌పాషా, దేప రాజు, కానుగు బాలరాజు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, శ్రీరాములుగౌడ్, గంగరాములు, సుర్కంటి బలరామ్‌రెడ్డి, రఘుపతి పాల్గొన్నారు.

ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా తిరుమలగిరి ఎంపిక



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పోలీస్‌స్టేషన్ రాష్ట్రస్థాయిలో ఏడోస్థానంతో పాటు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతో బుధవారం ఎస్పీ రాజేంద్రప్రసాద్ తిరుమలగిరి ఎస్సై శివకుమార్‌ను అభినందించారు.రాష్ట్ర స్థాయిలో పలు స్టేషన్లను నేర పరిశోధనలతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచినందుకు గాను ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా ఎంపిక చేశారు.ఈ మేరకు రాష్ట్ర డీజీపీ వివిధ పోలీస్‌స్టేషన్ల జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు తిరుమలగిరి ఎస్ఐ శివకుమార్‌ను అభినందించారు.

ప్రొహిబిషన్ కాలం పూర్తయ్యింది సారూ...
మరి రెగ్యులర్ ఎప్పుడు..?

- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మనోవేదన
- ఎంపీడీవో, ఎంపీపీలకు వినతి పత్రాలు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను సంపూర్ణంగా అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి భాగస్వాములైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గతంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వంచే నియామకమైనప్పటికీ నాలుగు సంవత్సరాలు ప్రొహిబిషన్ పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీలు మేజర్ గ్రామపంచాయతీలు తేడా లేకుండా అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నియమకాన్ని ప్రభుత్వం చేపట్టింది. 2019 ఏప్రిల్ 12వ తేదీన నియామకమైన పంచాయతీ కార్యదర్శులు 12 ఏప్రిల్ 23 నాటికి నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలం పూర్తి చేసుకున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ నుంచి ఎలాంటి ప్రకటన కానీ స్పందన కానీ రాలేదు. జిల్లాలో మొత్తం 834 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 651పైగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. నార్కట్‌పల్లి మండలంలో 29 గ్రామ పచాయతీలు ఉండగా అందులో 26 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మనోవేదన

పంచాయతీ కార్యదర్శి మూడు రకాల బాధ్యతలు చేపట్టడంతోపాటు 36 రకాల రిజిస్టర్లను సమర్థవంతంగా నిర్వహించాల్సింది. మేజర్ గ్రామపంచాయతీ, గ్రేడ్ 3 గ్రామపంచాయతీలకు తేడా లేకుండా పంచాయతీ కార్యదర్శులు అందరూ ఒకే రకమైన బాధ్యత నిర్వహించాల్సి ఉంది. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి 28 వేల 719 రూపాయలు ఒకే రకమైన వేతనాన్ని అందిస్తుంది. ఇతర వేతన భత్యాలు, పీఎఫ్, ఇంటి కిరాయి, సౌకర్యం, ఉద్యోగ భద్రత లేకుండానే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పూర్తి చేసుకున్నామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎంపీడీవో, ఎంపీపీలకు వినతి పత్రాలు

నాలుగు ఏండ్ల ప్రొహిబిషన్ కాలం పూర్తి కావడంతో వెంటనే ప్రభుత్వం సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరుతూ బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ ఆవరణలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీడీఓ యాదగిరిలకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రాలు అందజేశారు. అదేవిధంగా నాలుగు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేశారు. తమ 4 సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తయినందున ప్రభుత్వం చెప్పినట్టుగా ఈ నాలుగు సంవత్సరాలను సర్వీస్ కాలంగా పరిగణించి తమను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఫ్లెక్సీతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నరేష్, అలెందర్, గీతాంజలి, శ్రీకాంత్,రాంబాబు, రాణి, స్వరూప, రామస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల సమర్థవంతంగా నిర్వహించాం
వేముల అంజలి గౌడ్ (జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎనుగులదొరి)



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకునే విధంగా ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా నిర్వహించాం. ఉన్నతాధికారుల మన్ననలు పొందాం, ప్రజల అభిమానాన్ని చురగున్నాం. గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాం. మా సేవలను ప్రభుత్వం గుర్తించి వెంటనే సర్వీస్ క్రమబద్ధీకరించాలి.

మానసికంగా ఇబ్బందులు ఎదురైనా సమర్థవంతంగా పనిచేస్తున్నాం
నరేష్ యాదవ్ (జూనియర్ పంచాయతీ కార్యదర్శి, మాధవ ఎడవల్లి)



ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇతర శాఖలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ మానసికంగా ఇబ్బందులు ఎదురైన సమర్థవంతంగా పనిచేస్తున్నాం. ప్రభుత్వం విధించిన గడువు ముగిసింది. వెంటనే క్రమబద్ధీకరించాలని కోరుతున్నాం.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్నాం
అలెందర్‌రెడ్డి (జూనియర్ పంచాయతీ కార్యదర్శి, అమ్మనబోలు)



గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సంక్షేమ పథకాలు అమలులో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్నాం. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలను గుర్తించి ప్రభుత్వం వెంటనే సర్వీస్ క్రమబద్ధీకరించాలి.



వంద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరుకు సిద్ధం

- ప్రభుత్వం విప్ సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

కాంట్రాక్టర్లు ముందుకొచ్చినట్టయితే మండల కేంద్రంలో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తోడుగా మరో 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఆమె ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.2 కోట్లా41 లక్షలా 92,000 వ్యయంతో మండల కేంద్రంలో 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసినట్టు తెలిపారు. మండలకేంద్రంలో ఇంటిస్థలం, ఇండ్లులేని193మందినీఅధికారులు గుర్తించారన్నారు. లబ్ధిదారులకు రిజర్వేషన్ పాటిస్తూ, అధికారుల, అఖిలపక్ష నాయకుల, గ్రామ ప్రజల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా 48 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్టు చెప్పారు. 48 ఇండ్లకు కూడా గృహ విద్యుత్ మీటర్లు మంజూరు అయినవని, వారం రోజుల్లో ఇండ్లకు విద్యుత్ మీటర్లను, డ్రెయినేజీ పనులను పూర్తి చేయిస్తానని తెలిపారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకునే పేదలకు రూ.3 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలో మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఆమె పంపిణీ చేశారు. సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ , జెడ్పీటీసీ నరేందర్ గుప్తా తహసిల్దార్ జయమ్మ ,ఎంపీడీవో యాదగిరి, ఎంపీటీసీ యాస కవిత, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి అఖిలపక్ష నాయకులు బీసు చందర్ గౌడ్, భాషబోయిన ఉప్పలయ్య, యాస ఇంద్రారెడ్డి, పంజాల వెంకటేశం, కోరే బిక్షపతి, కాలే మల్లేశం, గడ్డం దశరథ గౌడ్, సోలిపురం అరుణ, బీసు ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియర్ ఎక్స్‌క్లూసివ్ కంపెనీలో అగ్ని ప్రమాదం

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్



యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూర్‌లోని ప్రీమియర్ ఎక్స్ క్లూసివ్ కంపెనీలో డీసీ 1 బిల్డింగ్‌లో బుధవారం అగ్నిప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. కంపెనీలోని డీసీ1 బిల్డింగ్‌లో అకస్మాత్తుగా మంటలు రావటంతో అందులో పని చేస్తున్న నలుగురు సిబ్బంది బయటకు వచ్చారు. మంటలను అదుపు చేయడం కోసం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి మూడు ఫైర్ ఇంజన్లతో వచ్చారు. ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదని కంపెనీ అధికారులు వెల్లడించారు. సుమారుగా యాభై లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించ ఉండవచ్చని కంపెనీ అధికారులు తెలిపారు. ఆ బ్లాక్ లో రేపు ఇన్వెస్టి గేషన్ చేసిన తరువాత వివరాలు వెల్లడిస్తామన్నారు.

నాగేశ్వర్‌రావుకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన పల్లె నాగేశ్వరరావు సరితా దంపతులను బుధవారం పట్టణ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ హుజూర్‌నగర్ నియోజకవర్గ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు మాట్లాడారు.నాగేశ్వరరావు కోదాడ మండలం తొగరాయల జన్మించి అంచలంచెలుగా ఎదిగి హైకోర్టు అడ్వకేట్‌గా పని చేసుకుంటూ నేడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని ఈ ప్రాంత ప్రజలకు ఎంతో గర్వకారణమన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఇంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై ఉన్న ఆదరణను ఓర్వలేకనే జాతీయ పార్టీల కుట్ర

- మోడీది అధికారిక పర్యటనా లేక పార్టీ పర్యటనా
- అభివృద్ధి నిరోధకులుగా మారిన గవర్నర్ తీరు
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

దేశవ్యాప్తంగా సీఎం కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే జాతీయ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలంగాణ పర్యటన అధికారిక పర్యటనా.. లేదంటే పార్టీ పర్యటనా అర్థం కాలేదన్నారు. అధికారిక కార్యక్రమాలకు బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌కి ఏం సంబంధమన్నారు. ప్రధానమంత్రి ప్రసంగం తెలంగాణ సమాజాన్ని నిరుత్సాహపరిచిందని, తెలంగాణ రాష్ట్రాన్నికి కేంద్రం ఏమిచ్చిందో చెప్పలేక మోదీ విషపూరిత ప్రసంగం చేసి వెళ్లారన్నారు. టోల్ ట్యాక్సుల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డివిరుస్తోందని, దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల వసూలు చేసిందని, ఒక్క తెలంగాణ నుండి రూ.1400 కోట్ల టోల్ ట్యాక్స్ వసూల్ చేసిందన్నారు. 14 కొత్త జాతీయ రహదారుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపామని, నల్లగొండ, దేవరకొండ, డిండి, నాగర్ కర్నూల్ జాతీయ రహదారి కావాలని కేంద్ర మంత్రికి లెటర్ రాసినా ఇప్పటి వరకు దానికి సమాధానం లేదన్నారు. 1998-99లో అటల్ బిహారి వాజ్ పేయ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలోనే నల్లగొండ, మాచర్ల రైల్వే లైన్ మంజూరు అయ్యిందని, అన్ని సర్వేలు కూడా పూర్తిఅయినా కానీ నరేంద్రమోడీ ప్రధాని అయిన తరువాత ఆ ప్రాజెక్టుని రిజెక్ట్ చేశారన్నారు. అటల్ బిహారి వాజపేయ్ మంజూరు చేసిన ప్రాజెక్టుని మోడీ వ్యతిరేకించారని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి చేసిన లబ్ది ఏంటో చెప్పాలన్నారు. ధరలు పెంచడం, ప్రభుత్వ ఆస్తులు అమ్మడం, ట్యాక్సులు పెంచడం తప్ప కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని కేసీఆర్ బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారు కాబట్టే ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై కక్షపురితంగా బీజేపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్టానికి చెందిన రెండు జాతీయ పార్టీల అధ్యక్షులు అక్కరకురాని ఆరోపణలు చేస్తున్నారని, అంతర్జాతీయ సంస్థలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని, మన రాష్ట్ర ప్రభుత్వం పలు జాతీయ అవార్డులు పొందిందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కడనికే ఈడీ, ఐటి దాడులు జరుతున్నాయని, రాష్ట్ర గవర్నర్ తీరు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే విధంగా ఉందన్నారు. గవర్నర్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని, గవర్నర్ అభివృద్ధి నిరోదకులుగా మారారన్నారు. మున్సిపల్ చట్ట సవరణ బిల్లును గవర్నర్ ఉద్దేశ్య పూర్వకంగా ఆపినట్లు కనిపిస్తుందని, అవిశ్వాలు పెరగాలి - పట్టణాల అభివృద్ధి ఆగాలి అనేది ఆమె ఉద్దేశ్యంగా ఉన్నట్లు అనిపిస్తుందని తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో పాల్గొనడం వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఉద్దేశ్యం ఉందని, ప్రభుత్వం ఆస్తులు ప్రయివేట్ పరం కావొద్దనేది సీఎం ముఖ్య ఉద్దేశమన్నారు.

ఫొటో వీడియో గ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఫొటోవీడియో గ్రాఫర్ల యూనియన్ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్. అన్నారు.బుధవారం పట్టణ పరిధిలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో కోదాడ ఫొటో, వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కోదాడలో నిర్మిస్తున్న ఆ సంఘ నూతన భవన నిర్మాణానికి ఆర్థికంగా సహకరిస్తానని తెలిపారు. సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ఫొటో రూపంలో ప్రజలకు చూపించేది ఫొటోగ్రాఫర్లేనన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్ కోశాధికారి వత్సవాయి ఉపేందర్ కార్యవర్గసభ్యులకు నియామక పత్రాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హుస్సేన్, జిల్లా అధ్యక్షులు కూరుట్ల లాలు, గౌరవ అధ్యక్షులు బొమ్మల జెమినినరేష్, నక్కా సురేష్, ఆనేదేవర్ శ్రీను,శేఖర్‌రెడ్డి, సైదులు. రమేష్ పాల్గొన్నారు.

విజయవంతంగా మోకాలి చిప్ప మార్పిడి శస్త్రచికిత్స

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో మోకాలి చిప్ప మార్పిడి శస్త్రచికిత్సను ప్రభుత్వ వైద్యులబృందం విజయవంతంగా నిర్వహించారు. మిర్యాల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయసుగల రామతార అనే వ్యక్తి కి వయస్సు రీత్యా వచ్చిన కుడి కాలు మోకాలి నొప్పి కారణంగా నడవలేక బాధలు పడుతున్న వేళ సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చాడు.మోకాలి చిప్ప మార్పిడి అనివార్యం కావడంతో వైద్యుల బృందం బుధవారం విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.ఆస్పత్రి సూపరిం టెండెంట్ మురళీధర్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగిన శస్త్రచికిత్సలో వైద్యులు డాక్టర్ సుధీర్, డాక్టర్ సందీప్, డాక్టర్ శ్రీనివాస్ హెచ్‌ఓడీ, డాక్టర్ గీత, హెచ్‌వోడీ ఎనస్తీషియా డాక్టర్ గిరిధర్ పాల్గొన్నారు.ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రిలో రూ.5 లక్షలు ఖర్చయ్యే శస్త్రచికిత్సను ప్రభుత్వాస్పత్రి వైద్యులు ఉచితంగా నిర్వహించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు.ప్రభుత్వాస్పత్రి వైద్యులకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

బంగారు పథకాలు సాధించిన లెంకల జగత్

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణానికి చెందిన లెంకల జగత్ విఖ్యాత్‌రెడ్డి జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. నల్లగొండ జిల్లా తరుపున రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొని మూడు బంగారు పతకాలు సాధించాడు. ఈనెల 27వ జరిగే నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ మొహాలీ 2023లో జిల్లా తరుపున ఆడనున్నారు. మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ఈనెల 14 నుండి జార్జిరెడ్డి వర్ధంతి సభలు

నవతెలంగాణ-నల్లగొండ

ఉస్మానియా అరుణ తార పీడీఎస్‌యూ వ్యవస్థాపకులు జార్జిరెడ్డి 51వ వర్ధంతి సభలు ఈనెల 14 నుండి 21 వరకు వారం రోజులపాటు విప్లవ స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు బొలుగూరి కిరణ్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వర్ధంతి సభలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బొలుగురి అనిల్ కుమార్, నాయకులు బాలరాజు, తోట రమేష్ ,సైదులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం కుట్రలు తిప్పికొట్టాలి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

బడ్జెట్‌లో నిధులు తగ్గించి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారీ ఐలయ్య, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజలు పిలుపునిచ్చారు.



నల్లగొండ రూరల్

బుధవారం నల్లగొండ మండలం దండెంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో కలిసి పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వం గ్రామీణ పేదలకు జీవనోపాధి కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పెట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరానికి 100 రోజుల పని గ్యారంటీ ఉండేదని తెలిపారు. ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో 40 శాతం నిధులు తగ్గించారని ఆరోపించారు. మారుతున్న కాలానుగుణంగా



నల్లగొండ

బడ్జెట్‌లో నిధులు పెంచి 200 రోజుల పని దినాలు 600 రూపాయల రోజు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మంచినీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. పనిముట్లు, పారలు, టెంకులు, తట్టలు పంపిణీ చేయాలని చెప్పారు. అనేక గ్రామాలలో బిల్లులు పెండింగ్ ఉన్నాయని అవి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గోలి నరసింహ, గ్రామ అధ్యక్షురాలు గోపగోని అలివేలు, ప్రధాన కార్యదర్శి సంద గణేష్, ఉపాధ్యక్షులు పిట్టల వెంకటమ్మ, బుర్ర సాలయ్య, సహాయ కార్యదర్శి మీసాల రాములు, బుర్ర సైదమ్మ, మల్లె పోయిన బక్కమ్మ, బొడ్డుపల్లి అనసూర్య, మన్యం అంజయ్య, చింతపల్లి ధనమ్మ, అల్లి వెంకన్న ఎలమంచమ్మ చింతపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

చనిపోయిన ఉపాధి కూలీలకు 20 లక్షలు ఇవ్వాలి

నల్లగొండ : చనిపోయిన ఉపాధి కూలీలకు 20 లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చండూరు మండల పరిధిలోని దోనిపాముల గ్రామంలో మంగళవారం ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ఇద్దరు చిలకరాజు లింగమ్మ (60), సూర లక్ష్మమ్మ (62) ఉపాధి హామీ కూలీలు మృతి చెందారు. బుధవారం పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్‌లో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క మృతదేహానికి 20 లక్షలు ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం భిక్షం, జిల్లా ఉపాధ్యక్షులు గండమల్ల రాములు, బొమ్మరగొని కిరణ్ (అడ్వకేట్), దోనిపాముల సర్పంచ్ తిప్పర్తి దేవేందర్, దాసరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను పరిశీలన చేయాలి

- ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఓటర్ జాబితా నుండి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలన చేసి ధృవీకరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం ఆయన రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టీ.రవి కిరణ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఫోటో సిమిలరీ ఎంట్రీ పరిశీలన, బూత్ స్థాయి అధికారుల నియామకం, ఆధార్ నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి సమాధానమిస్తూ మాట్లాడారు. జిల్లాలోని 1,747 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పూర్తిస్థాయిలో 1,747 బూత్ లెవల్ అధికారులు ఉన్నారని, బూత్ లెవెల్ అధికారులు, తహశీల్దార్‌ల ద్వారా ఓటర్ల జాబితాలో తొలగింపుకు గురైన ఓటర్లను పరిశీలించి అర్హులైన వారు వుంటే ధృవీకరణ చేసి ఓటర్‌గా నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎస్‌డీసీ యూనిట్ 2 రోహిత్ సింగ్, ఆర్డీఓ జయ చంద్రరెడ్డి, ఎన్నికల డీటీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ పోరాటంలో ఏఐకేఎస్ పాత్ర చారిత్రాత్మకం

- మద్దతు ధర చట్టం చేయాలి
- అమరవీరుల ఆశయాల సాధన కోసం పోరాటం
- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం



మునుగోడు

నవతెలంగాణ-మునుగోడు

రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన పోరాటమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మునుగోడులో అమరవీరుల భవనం ఎదుట ఏఐకేఎస్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐకేఎస్ నేటికీ రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవలే ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందన్నారు. అనేకరకాలుగా రైతాంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత కిసాన్ సభలో ప్రజలు విస్తృతంగా చేరి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు, అమరవీరుల ఆశయాల కనుగుణంగా ఏఐకేఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు వేముల లింగుస్వామి, మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, వడ్లమూడి హనుమయ్య, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, బోళ్ల ఎట్టయ్య, కొంక రాజయ్య, దుబ్బ రాములు, పగడాల కాంతయ్య, మహ్మద్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది చారిత్రాత్మకమైన పోరాటమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శిమొగుదాల వెంకటేశం, సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. బుధవారం చండూరు మండల కేంద్రంలో, నేర్మట గ్రామంలో ఏఐకేఎస్ జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొమ్మరగొని కిరణ్ (అడ్వకేట్), రైతు సంఘం నాయకులు బొమ్మర గొని యాదయ్య, ఈరగట్ల స్వామి,నారపాక శంకరయ్య, బుర్కల స్వామి, కొత్తపల్లి



గట్టుప్పల్ మండలంలో....

వెంకన్న,మాధురి,సరస్వతి,లక్ష్మమ్మ,లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండలంలో....

రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం గట్టుప్పల మండలం టౌన్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు తిరందాస్ బిక్షమయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా



చండూర్

సీపీఐ(ఎం) గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ. రబ్బాని, కర్నాటి సుధాకర్, పెద్దగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి,నల్లవెల్లి బిక్షం, కుక్కునూరు నగేష్, వడ్డేపల్లి లక్ష్మయ్య, ఖమ్మం చిన్న యాదయ్య, దుబ్బాక సాయిలు, కర్నాటి వెంకటేశం, మొద్దు గాలయ్య, కర్నాటి యాదయ్య, కురుమతి అబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో రైతే మహారాజు

- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేసీఆర్ ప్రభుత్వంలో రైతు మహారాజుల బతుకుతున్నాడని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటున్నారని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళ హనుమంతురెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ రామకృష్ణ మండల అధ్యక్షుడు సైదులు యాదవ్, మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ ఏడీఏ నాగమణ, ఏవో కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ సేవలు మరువలేనివి

గంగాధర్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తిరునగర్ గంగాధర్ జయంతి సందర్భంగా రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలులేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం తిరునగర్ గంగాధర్ ఎన్నో పోరాటాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్‌గా నాలక్ష్మి, అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మగ్గం పాషా, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ యాప్‌లతో మోసపోవద్దు

- జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ

మోసపూరితమైన ఆన్ లైన్ యాప్‌లలో అధిక వడ్డీ ఆశా చూపి, పెట్టుబడికి రెట్టింపు సొమ్ము వస్తాయని అనేక మంది అమాయకులని మోసం చేస్తున్న కేసులు ఈ మధ్య కాలంలో చాలా నమోదు అవుతున్నాయని జిల్లా ఎస్పీ అపూర్వరావ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ లైన్ యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే లింకులు, మెసేజ్‌లు క్లిక్ చేయకూడని, నకిలీ వెబ్‌సైట్ల ద్వారా అమాయకులను నమ్మించి వారి వద్ద నుంచి డబ్బులు లాగేస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా వైద్య సహాయం, పేరు పొందిన కంపెనీలలో ఉద్యోగాల పేరుతో సులభంగా నమ్మే మోసాలను ఎంచుకొని మోసాలు చేస్తున్నరని ఎవరు అలాంటి యాప్‌లను డౌన్లోడ్ చేయకూడదని పేర్కొన్నారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు గురి అయితే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని, లేని యెడల హెల్ప్ లైన్ నంబర్ 1930 కానీ 155260 కి కాల్ చేసి సమాచారం అందివ్వాలి సూచించారు.



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-కేతపల్లి

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతేపల్లి మండలంలోని కాసనగోడు, బొప్పారం, కొత్తపేట గ్రామాలల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులకు, సాగునీరు, ఉచిత విద్యుత్ పెట్టుబడి సాయం అందించడంతో అధిక ధాన్యం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ ముందజలో ఉందన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మారం వెంకటరెడ్డి, ఎంపీటీసీ బుర్రి యాదవ రెడ్డి, కాసనగోడు బొప్పారం కొత్తపేట సర్పంచ్ లు చల్లా పూలమ్మ, కర్ర ప్రభాకర్‌రెడ్డి, బచ్చు జానకి రాములు, గ్రామశాఖ అధ్యక్షులు రాచకొండ సైదులు, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచకొండ నాగమ్మ, కార్మికశాఖ మండల అధ్యక్షుడు దాసరి సుధాకర్, మైనార్టీ మండల ఉపాధ్యక్షుడు యూసుఫ్‌అలీ, మాజీ ఎంపీటీసీ దాసరి సునీత, వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడిన నేత నాగయ్య

నవతెలంగాణ-నల్లగొండ



కల్లుగీత, ఇతర చేతివృత్తిదారుల హక్కుల కోసం వృత్తి రక్షణ-వృత్తిదారుల సంక్షేమం కోసం పోరాడిన నాయకుడు వేముల నాగయ్య అని తెలంగాణ చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారీ ఐలయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. బుధవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో వేముల నాగయ్య ఏడవ వర్ధంతిని తెలంగాణ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ డివిజన్లో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి సాధించిన మహా నాయకుడు వేముల నాగయ్య అని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, ఆవాజ్ పట్టణ కార్యదర్శి ఎస్‌కే. సాజిద్, బొల్లు రవీంద్రకుమార్, పోలే సత్యనారాయణ, గండమల్ల రాములు, కిరణ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రోజు కూలి రూ. 600 ఇవ్వాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు

నవతెలంగాణ-కేతపల్లి



ఉపాధికూలీలకు రోజు కూలీ రూ.600 ఇవ్వాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన వెంకులు డిమాండ్ చేశారు. బుధవారం కేతపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్న వెంకలు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగునంగా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వలన పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కార్మికులను దూరం చేస్తున్న మోడీకి వ్యతిరేకగా పోరాడలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కార్మికులకు శ్రమకు తగిన వేతనాలు రావడం లేదని, క్యూబిక్ మీటర్ రేటు పెంచాలని, పని చేసె చోట సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు చింతపల్లి లూర్దుమారయ్య, నాయకులు వీరబోయన సౌదయ్య, జటంగి ఎల్లమ్మ, మందాసు పెద్ద మల్లయ్య, మారయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల ఏరియర్స్ చెల్లించాలి

- 26 నుండి నిరవధిక సమ్మె
- కమిషనర్‌కు సమ్మె నోటీస్

నవతెలంగాణ-నల్లగొండ



మున్సిపల్ కార్మికులకు రావలసిన 11వ పీఆర్సి ఏరియర్స్ ఈనెల 25 నాటికి చెల్లించని, లేనిపక్షంలో 26 నుండి నెరవేదిక సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ కే.రమణచారికి సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, బీఆర్‌టీయూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతూ 2021 జూన్ నుండి పెరిగిన వేతనాలు అమలు చేస్తామని జీవో నెంబర్ 60 ఇచ్చిందన్నారు. పెరిగిన వేతనాలు 12 నెలల ఏరియర్స్ వెంటనే చెల్లించాలని అనేకమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో సమ్మె నోటీస్ ఇచ్చిన సందర్భంలో మార్చిలో ఇస్తామని హామీ ఇచ్చారని, కాని అమలు జరగలేదన్నారు. ఈనెల 25 నాటికి ఏరియర్స్ చెల్లించని పక్షంలో 26 నుండి నిరువధిక సమ్మె చేస్తామని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు రావలసిన ఏరియర్స్ ఇప్పించడం కోసం స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్లు జోక్యం చేసుకొని వెంటనే చెల్లించే విధంగా చూడాలని కోరారు. లేనియెడల 26 నుండి చేసే నిరవధిక సమ్మెకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు పెరిక కృష్ణ, బీఆర్ టీ యూ ఎండీ.అబ్దుల్లాలీఫ్, ఐఎన్ టీయూసీ పెరిక కళ్యాణ్, వివిధ విభాగాల కార్మికులు పేర్ల సంజీవ, పందుల లింగయ్య,పేర్ల వెంకన్న, సిహెచ్.రాములు, బీ.నరసింహ, రామలింగయ్య, బొప్పన శ్రీనివాస్, పాండు, యాదయ్య, బరిగెల నర్సింహ, బొజ్జ లక్ష్మణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి

- అనుమతులు ఇచ్చేటప్పుడు కఠిన నిబంధనలు పెట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వైద్యం చేయకుండానే నకిలీ బిల్లులు పెట్టి సీఎం సహాయ నిధి కాజేసిన బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షులు డాక్టర్ మాధవ కుమార్, కార్యదర్శి డాక్టర్ కిషోర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని, అలాంటి వృత్తిని అవమానపరిచే విధంగా కొందరు మోసగాళ్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వైద్య కోర్సులు చేయని నాన్ వైద్యులు మెడికల్ రంగంలో వచ్చి ఆస్పత్రులలో నిర్వహిస్తున్నారని తెలిపారు. అర్హత లేకపోయినా ఆస్పత్రులు ఏర్పాటు చేసి వైద్య సేవలందిస్తున్నారని, అలాంటి వారిపై వైద్య అధికారులు కఠినంగా వ్యవహరించాలని కోరారు. కుంభకోణానికి పాల్పడిన బాధ్యులందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం


నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో మే 1 నుండి 31వ తేదీ వరకు 12 నుండి 14 సంవత్సరాల బాల బాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎండీ. మక్బుల్ హైమద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను నల్లగొండలోని జిల్లా యువజన క్రిడలశాఖ కార్యాలయంలలో ఈనెల 21వ తేదీలోగా అందజేయాలని పేర్కొన్నారు.

రేపు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో బహుమతులను ప్రధానం చేయనున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ డీడీ సల్మా భాను బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని పాఠశాల, కళాశాలల వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గతంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన ముగ్గురు నల్లగొండ జిల్లా విద్యార్థులు బహుమతులు అందుకోనున్నారని తెలిపారు.


అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
గురువారం 13 ఏప్రిల్ 2023

పట్టణ సీఐగా ఆంజనేయులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ సీఐగా ఆంజనేయులు బుధవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన శివశంకర్ సూర్యాపేట డీఎస్‌బీకి బదిలీ కావడంతో ఆయన స్థానంలో మునగాల సీఐగా నిధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు ఇక్కడికి వచ్చారు. నూతన సీఐ మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణలో పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.సీఐకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



పేదలు ఆత్మగౌరవంగా బతికేందుకే డబుల్ బెడ్ రూమ్ పథకం

నవతెలంగాణ-కోదాడరూరల్

పేదలు ఆత్మ గౌరవంగా బతికేందుకు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకం తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలపరిధిలోని బీక్యాతండా గ్రామంలో మూడు కోట్ల 14 లక్షలా 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్తు అంబేద్కర్, ఆర్డీవో కిషోర్‌కుమార్, ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, సొసైటీ చైర్మెన్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.





అర్హులైన ప్రతి గీత కార్మికునికి సభ్యత్వం ఇవ్వాలి

- కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

అర్హులైన ప్రతి గీత కార్మికునికి సభ్యత్వం ఇవ్వాలని కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని నెమ్మికల్ గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘంలో కొత్తగా తాటి చెట్లు ఎక్కుతున్న దాదాపు 68 మంది గీత కార్మికులు హాజరయ్యారు.గీత కార్మికసంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై పి.కుమారస్వామి తాటి ట్యాపింగ్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిచెట్లు ఎక్కుతున్న గీత కార్మికులందరికీ సభ్యత్వం గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు.గుర్తింపుకార్డు ద్వారానే ప్రభుత్వం గీత కార్మికులకు తన సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. 50 ఏండ్లు నిండిన ప్రతిగీత కార్మికునికి వృద్ధాప్య పెన్షన్ వస్తుందన్నారు.ప్రమాదశావత్తు తాటిచెట్టుపై నుండి పడి గాయపడిన మృతి చెందిన సభ్యత్వాలు ఉంటేనే సంక్షేమపథకాలు అందుతాయన్నారు.ఎక్సైజ్ ఎస్సై కుమారస్వామి మాట్లాడుతూ గీత వృత్తి చాలా ప్రమాదకరమైనదన్నారు.గీత కార్మికులు చాలా జాగ్రత్తతో తాటిచెట్లు ఎక్కాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, జిల్లా నాయకులు అబ్బగాని భిక్షం,ఉయ్యాల నగేష్, బీసీ కమిటీ జిల్లా అధ్యక్షులు కసగాని బ్రహ్మంగౌడ్, జెర్రిపోతుల కృష్ణ,నోముడి వెంకన్న, బెల్లంకొండ ఇస్తారి, వెంకన్న,ఎక్సైజ్ జమీందార్,నజీర్, గ్రామ సొసైటీ అధ్యక్షుడు చౌగోని మల్లయ్య, తండు రాములు, తండు అంజయ్య, మడ్డి రాములు, నారగాని మధుసూదన్, నారాయణ, గుండు లింగయ్య, మడ్డి లక్ష్మణ్, బుడిగ సత్తయ్య పూజర్ల శంకర్, మడ్డినరేష్, మడ్డిమహేష్ పాల్గొన్నారు.



వెంకటయ్య మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట యోధులు,సీపీఐసీనియర్ నాయకులు బొమ్మగాని వెంకటయ్య మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.వెంకటయ్య మృతదేహాన్ని బుధవారం స్థానిక నివాసంలో నెమ్మాది సందర్శించి భౌతికకాయంపై పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటయ్య సూర్యాపేట ప్రాంతంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు.వెంకటయ్య మృతి పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పక్షాన సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు,మట్టి పల్లి సైదులు, కోటగోపి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ, జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, చిన్నపంగనర్సయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, పట్టణ నాయకులు వల్లపుదాసు సాయికుమార్ పాల్గొన్నారు.



జగన్నాథపురంలో ఏఐకేఎస్ వార్షికోత్సవం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని జగన్నాథపురం గ్రామంలో బుధవారం అఖిలభారత కిసాన్ సభ ఏఐకేఎస్ 88వ వార్షికోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్‌కె.సైదా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు.కౌలు రైతులకు కూడా రైతుబంధు, రైతుబీమా పథకాలు వర్తింపజేయాలన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచనలను మానుకోవాలని హితవు పలికారు.స్వామినాథం సిఫార్సులు అమలు చేయాలని, రైతులకు కనీసం మద్దతుధర కల్పించాలని కోరారు.వెంటనే ఐకేపీకేంద్రాలను ప్రారంభించి రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన వెంకన్నరైతుసంఘం గ్రామ అధ్యక్షులు నీలారపు కొమరయ్య, కార్యదర్శి భూతం మోహన్‌బాబు, సింగిల్‌విండో డైరెక్టర్ వెంపటి వీరబ్రహ్మం, శాఖ కార్యదర్శులు ఎస్‌కె.ఖాజాబీ, భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, కొల్లు నాగేశ్వరరావు, బొల్లం పుల్లయ్య గడ్డ గోవిందరాజు, ఎస్‌కె.నబీసాహెబ్ పాల్గొన్నారు.

ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన వెంకటయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

తన సోదరుడు బొమ్మగాని ధర్మభిక్షం బాటలో నడుస్తూ ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు బొమ్మగాని వెంకటయ్య అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.అనారోగ్యంతో స్వర్గస్తులైన స్వాతంత్ర్య సమరయోధులు బొమ్మగాని వెంకటయ్య భౌతికకాయానికి బుధవారం స్థానిక నివాసంలో మంత్రి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్ట్ జీవనవిధానాన్ని ఆస్వాదించిన మహనీయులు వెంకటయ్య అన్నారు.ఆయన మరణం సమాజానికి, కుటుంబసభ్యులకు తీరని లోటు అని అన్నారు.మంత్రి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణమ్మ, వైస్‌చైర్మెన్ కిషోర్, అనంతుల దుర్గాప్రసాద్, కేవీఎల్ నేతలు ఉన్నారు.

జిల్లాదాసు ఆశయాలు సాధిద్దాం

నవతెలంగాణ-కోదాడరూరల్

జిల్లా దాసు ఆశయాలు సాధిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం మండలపరిధిలోని కాపుగల్లు గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా దాసు సంస్మరణ సభలో వారి చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పిస్తూ మాట్లాడారు.గ్రామస్థాయి నుంచి మండల నియోజకవర్గ స్థాయిలో వ్యవసాయ కార్మికులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక ఉద్యమాలు చేసి ప్రజా సమస్యల పరిష్కరించడంలో జిల్లా దాసు ముఖ్యపాత్ర పోషించారన్నారు. కాపుగల్లు గ్రామంలో వ్యవసాయ కార్మికులకు కూలి రేట్లు పెంచే విషయంలో ఆ గ్రామంలో కూలీలను ఏకం చేసి కూలి పోరాటాలు నడిపి కులి రేట్లు పెంచుకునే వారిని ఆ గ్రామంలో సీపీఐ(ఎం) నాయకునిగా పని చేస్తూ తుదిశ్వాస విడిచేంత వరకు ఎర్రజెండా నీడలోనే పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, ఎం.ముత్యాలు,మండల కార్యదర్శి అలసగాని బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చినవెంకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెల్ది పద్మావతి, సీఐటీయూ కోదాడ మండల కార్యదర్శి ఎస్.రాధాకృష్ణ ,జిల్లా మాజీ డీసీసీబీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, డాక్టర్ ఎస్.సూర్యనారాయణ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సైదానాయక్, శ్రీను,జిల్లా బోసుబాబు, కాసానిధనయ్య పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్రంలో ప్రస్తుతం న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు అన్నారు బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ఆయన సతీమణి సరితతో కలిసి మాట్లాడారు.తనకు జన్మనిచ్చిన, తానువిద్యను అభ్యసించిన ఈ ప్రాంతాన్ని తాను ఎప్పుడు మరిచిపోనన్నారు.ఈ ప్రాంత న్యాయవాదుల అభ్యున్నతికి ఎల్లవేళల కృషి చేస్తానన్నారు త్వరలో సీఎం కేసీఆర్‌ను కలిసి రాష్ట్రంలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.15 వేల ఉపకారవేతనం అందించాలని విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తామన్నారు.స్థానిక కోర్టు ఎమస్యలతో పాటు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.న్యాయవాదుల రక్షణ కోసంన్యాయవాద రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తామన్నారు.న్యాయవాదుల జోలికి ఎవరైనా వస్తే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు అన్నారు.నాగేశ్వరరావు భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.బడుగు బలహీన వర్గాల ప్రజాసేవకు మరింత అంకితం కావాలని కోరారు.అనంతరం పల్లె నాగేశ్వరరావు సరిత దంపతులను గజమాల, పూలమాలతో, శాలువాలతో పలువురు సన్మానించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సామల రామిరెడ్డి జక్కుల నాగేశ్వరరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రవికుమార్, చనగాని యాదగిరి, వట్టికోటి అంజయ్య ,రమణారెడ్డి, పి.చంద్రయ్య,చల్లా కృష్ణయ్య, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, ధూళిపాల శ్రీనివాసరావు, సురేష్‌నాయక్, శంకర్‌నాయక్, సైదాహుస్సేన్, క్రాంతి, ప్రదీప్తి,రమాదేవి, ఆర్.వెంకటేశ్వర్లు, ఎం.గోపినాథ్, మాధవరెడ్డి,ఏజీపీలు అంబటి శ్రీనివాసరెడ్డి ,గోపాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాలి

నవతెలంగాణ-చిలుకూరు

ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రెండో విడత గొర్రెల పంపిణీ,అంబేద్కర్ జయంతిని, వేసవికాలంలో నీటి వసతిని నిర్వహించాలని తహసీల్దార్ రాజేశ్వరిదేవి,ఎంపీడీవో ఈదయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.ప్రభుత్వం రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ఉన్నందున అర్హులైన లబ్దిదారులను గ్రామాలలో గుర్తించి ఇవ్వాలని కోరారు.ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నిర్వహించాలన్నారు.వేసవికాలం కావడంతో అన్ని గ్రామాలలో నీటి వసతి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండుయాదవ్,అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్ రెగ్యులైజేషన్ చేయాలని వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ పూర్తి అయిన సందర్భంగా రెగ్యులైజేషన్ చేయాలని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు పాల్గొన్నారు.



మహిళా సమ్మాన్ సర్టిఫికెట్‌తో మహిళలకు చేయుత

నవతెలంగాణ-గరిడేపల్లి

కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా నూతంగా ప్రవేశ పెట్టిన మహిళా సమ్మాన్ సర్టిఫికెట్‌తో మహిళలకు చేయూత చేకూరుతుందని హుజూర్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సందీప్, సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉపతపాలా కార్యాలయంలో గ్రామీణ పోస్టల్ ఉద్యోగులకు మహిళా సమ్మాన్ సర్టిఫికెట్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. మహిళా సమ్మాన్ సర్టిఫికెట్ ద్వారా రూ.1000 నుండి రూ.2 లక్షల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసుకోవచ్చన్నారు.దీని కాలపరిమితి రెండేండ్ల పాటు ఉంటుందన్నారు.ఈ పథకానికి 7.5శాతం చక్రవడ్డీని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.ఈ నెల నుండి పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, అప్పుడే పుట్టిన బాలికల నుండి వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి మహిళా ఈ పథకంలో చేరవచ్చని తెలిపారు.అనంతరం గ్రామంలో పథకంపై ర్యాలీ నిర్వహించి, గ్రామంలో గడప గడపకు వెళ్లి మహిళలకు అవగహన కల్పించి నూతన ఖాతాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సబ్ పోస్టమాస్టర్ దారావత్ చందులాల్, మెయిల్ వర్షల్ లు జి. కోటయ్య, ఏంప మతిన్, సుదీర్ బాబు, వేణు, అప్పయ్య, ఆంజనేయులు, బీపీఎంలు చంద్రయ్య, బలరాం,అంజి, స్రియాంక, కవిశ్రీలేఖ, శిరీష, రాంబాబు, రాము,ఏబీపీఎంలు పుల్లయ్య, భాష, వెంకటాచారి, శ్రీనునాయక్, సైదులు, సంజీవ, సతీష్ సైదులు, ప్రవీణ్, సంధ్య, డాక్ సేవకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 14న మంచిర్యాలలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్ పిలుపునిచ్చారు.బుధవారం మండలకేంద్రంలోని నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ,వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కోరారు.సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్,జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, జైరామ్ రమేష్, కొప్పుల రాజు, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత భట్టి విక్రమార్క, హాజరవుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ ఈఆర్ అంబేద్కర్ జయంతి రోజున సభను ఏర్పాటు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్‌రావు,మిట్టగడుపుల అనోక్, జహంగీర్, రాంబాబు, గంగయ్య వివిధ గ్రామాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా ఏప్రిల్ 11తో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషన్ కాలం పూర్తయినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి పే స్కేల్ వర్తింపజేయాలని బుధవారం మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు ధరావత్ కుమారిబాబు నాయక్,వైస్ ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రెగ్యులర్ చేసే విధంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు కొప్పులబక్కయ్య,ప్రధాన కార్యదర్శి మధు,కోశాధికారి రజిని, జిల్లా కోశాధికారి అశోక్‌కుమార్,మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా యువజన క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో మే 01 నుండి 31 వరకు 14 ఏండ్లలోపు వయస్సు కలిగిన బాలబాలికలకు ప్రాముఖ్యత కలిగిన కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్ బాల్, ఇతర క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించబడుతున్నాయని జిల్లా యువజన క్రీడా అధికారి బి వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించుటకు ఉత్సాహవంతులైన వ్యాయమ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు.పూర్తి వివరాలతో తమ దరఖాస్తులను సూర్యాపేట కల్లెక్టరేట్ కాంప్లెక్స్‌లో గల జిల్లా యువజన, క్రీడల కార్యాలయములో ఈనెల 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఇతర వివరాలకు 9100949979కు సంప్రదించాలని కోరారు.

రైతులకు అవగాహన

నవతెలంగాణ-చివ్వెంల


మండలంలోని అక్కలదేవిగూడెం గ్రామంలో ఉపాధి హామీ పని వద్ద రైతుతో కలిసి యంత్రంతో నేరుగా వరి విత్తే విధానం పై సమావేశం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు.డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట,నల్గొండ జిల్లా ఏరియా మేనేజర్ రాచకొండ వీరస్వామి, చివ్వెంల మండల ఆఫీసర్ లింగరాజు వ్యవసాయ కార్యక్రమాలు గ్రామ సభలు నిర్వహించి రైతులకు యంత్రంతో నేరుగా వరి విత్తే విధానాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. యంత్రంతో ఆరుతడి పద్ధతిలో వరి సాగు చేయడానికి నీటి లభ్యత తక్కువ ఉన్న ప్రాంతాలు లేదా వర్షాధార పంటలు పండించే భూముల్లో అడపా దడపా నీరు అందించే సౌకర్యం గల ప్రాంతాలు చెరువుల కింద సాగు చేయడానికి ఉన్న భూములు అనుకూలమన్నారు.వరి పంటను పండించేందుకు రైతులు ఆధునిక యాంత్రీకరణ విధానాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు.విత్తనం, ఎరువులు ఒకేసారి వేసే యంత్రం (ఫెర్టి కమ్ సీడ్ డీలర్ మిషిన్) ద్వారా వరి సాగు చేపట్టడం వలన సంప్రదాయ పద్ధతితో చేసే నారుమడి తయారీ, నారు పెంపకం, పొలం దమ్ము చేయడం, నాట్లు వేసే విధానాలు ఉండవు కనుక సాగు ఖర్చు సుమారు రూ.8 వేల వరకు ఆదా అవుతుందన్నారు.త్తనాలు కూడా ఎకరాకు సుమారు 10 లేదా 12 కిలోలు మాత్రమే సరిపోతాయని ఈ పద్ధతి వలన విత్తనాలు కూడా ఆదా అవుతాయన్నారు.ఈ ఏడాది ఖరీఫ్ సాగు కోసం యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకు వస్తామని రైతు సోదరులు అందరూ ఈ యంత్రాలను సక్రమంగా వినియోగించుకొని సాగు ఖర్చులను తగ్గించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్ట గురువేందర్, శ్రీకాంత్, రవీందర్ రైతులు,కొంగల సతీష్, తదితరులు పాల్గొన్నారు.



రైతాంగ పోరాటంలో ఏఐకేఎస్‌కు ఘనచరిత్ర

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

రైతాంగ పోరాటంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్)ది ఘనమైన చరిత్ర అని రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం అమరవీరుల భవనంలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన ఏఐకేఎస్ జెండాను ఎగురవేసి మాట్లాడారు.ఒకపక్క స్వాతంత్ర్యఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసింది ఏఐకెఎస్ మాత్రమేనన్నారు.కరళ, బెంగాల్‌లలో తెబాగా, వర్లీ ఆదివాసి పోరాటం, పున్నప్ర వాయిలార్ పోరాటాలు, తెలంగాణలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి విముక్తి, హక్కులు సాధించిన ఘనత ఏఐకెఎస్‌దని కొనియాడారు.ఇటీవల ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగారపు పాండు, కౌలుదారుల సంఘం రాష్ట్ర నాయకుడు దుగ్గి బ్రహ్మం, సీనియర్ నాయకుడు పులిచింతల వెంకటరెడ్డి,సంఘం పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు పాశం వీరబాబు,రేపాకుల మురళి, ప్రజాసంఘాల నాయకుల పొసనబోయినహుస్సేన్, శీలం శ్రీను,తుమ్మకొమ్మ యోనా,జక్కుల వెంకటేశ్వర్లు,చిన్నం వీరమల్లు,తురక వీరయ్య, పిట్టల నాగేశ్వరరావు, పాశం వెంకతనారాయణ,రేపాకుల వెంకన్న,శీలం వెంకన్న, రేపాకుల వీరస్వామి,వట్టికూటి నాగేశ్వరరావు,శీతల చందు,పిట్టల రమేష్,ముసని శంభయ్య,చింతకాయల యశోద,కే. రాజు,చింత కాయల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.





రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

లక్ష రూపాయల లోపు బ్యాంకులో రుణం తీసుకున్న రైతుల రుణాలను మాఫీ చేయటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామ పంచాయతీ పరిధిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.దశలవారీగా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటి వరకు రైతు రుణమాఫీ చేయలేదని అన్నారు. 10ఎకరాల పైబడి ఉన్న రైతులకు నేటికి రైతుబంధు చెల్లించలేదని రైతుబంధు డబ్బులు ఇవ్వలేదన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇస్తానన్న హామీ నెరవేర్చలేదని తెలిపారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజను ప్రభుత్వం సేకరించాలని వ్యవసాయ రంగంలో పెరిగిన ధరలకు అనుగుణంగా గిట్టుబాటు ధర పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెం శిరీష, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ రాధాకృష్ణ, డీసీఎంఎల్ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, రవికుమార్ దేశ్‌ముఖ్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సూర్యాపేటరూరల్ :రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం అన్నారు.సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలో ఐకేపీ సెంటర్లను వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, వైస్ ఎంపీపీ శ్రీనివాసనాయుడు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కక్కిరేణి,నాగయ్య, సర్పంచ్ పాముల,ఉపేందర్, ఎంపీటీసీ మామిడికిరణ్, ఉపసర్పంచ్ సుజాత వెంకన్న, వార్డు సభ్యులు, ఎంపీడీఓ శీనివాసరావు, ఏపీఎం వెంకయ్య, ఏవో జాన్‌మియా, గ్రామ కార్యదర్శి సునీల్‌కుమార్,ఏఈఓ ఆయేషా, సీసీ విజయ భాను, పుట్ట పుల్లారెడ్డి, సుదర్శన్ పాల్గొన్నారు.

ఎరుకల నాంచారమ్మ తల్లి జాతర పోస్టర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ఎరుకల నాంచారమ్మ తల్లి జాతర పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు బుధవారం నానక్రాంగూడలోని తన నివాసంలో ఆవిష్కరించినట్లు ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములన్న, కోశాధికారి కుతాడి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ,ఉపాధ్యక్షులు కెంసరం నాగులు,మర్లపురం గోపాల్, సలహాదరుడు కేంసరం మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి,గజ్వేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురకుల సాయి,యువజన విభాగం కన్వీనర్ కుతాడి విశ్వనాథ్, సంసారం నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

పట్టణంలోని కాంగ్రెస్ మండల కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ పట్టణకమిటీ సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ గౌరవ అధ్యక్షులుగా ముక్కెర్ల మల్లేష్ యాదవ్, టౌన్ అధ్యక్షుడిగా బందారపు బిక్షపతి గౌడ్ ,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుండు నరసింహ గౌడ్, టౌన్ ప్రధాన కార్యదర్శి ఆకుల గణేష్ యాదవ్, టౌన్ ఉపాధ్యక్షులు ములుగు శ్రీరాములు, ఎస్ డి మహిమూద్, మిరియాల సాయిలు, ముక్కెర్ల వెంకటేష్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడిగా బూడిద మధు, మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ సలామ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బండారి హరిప్రసాద్, కార్యదర్శి గుండ్లపల్లి ముత్యాలును ఎన్నుకున్నారు.

బూడిద సత్తమ్మ సేవలు అభినందనీయం



- రాష్ట్ర మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ -ఆత్మకూర్ ఎం

మహిళల,గ్రామఅభివృద్ధికి బూడిద సత్తమ్మ చేసిన సేవలు అభినందనీయమని రాష్ట్ర ప్రోహిబిషన్,ఎక్సైజ్,క్రీడల,పర్యాటకశాఖమంత్రివిరనవోళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యం మరణించారు. బుధవారం మండలంలోని పారుపల్లి గ్రామంలోని బిక్షమయ్యగౌడ్ వ్యవసాయ క్షేత్రంలో బూడిద సత్తమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని సత్తమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు, సత్తమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నివాళులర్పించిన ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి

పారుపల్లి గ్రామంలో బూడిద బిక్షమయ్య గౌడ్ తల్లీ బూడిద సత్తమ్మ దశదిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నరసయ్య గౌడ్, బీజేపీరాష్ట్ర నాయకులుసూదగానిహరిశంకర్ గౌడ్ లతో పాటు పలువురు రాజకీయ నాయకులు పాల్గొని బూడిద సత్తమ్మచిత్రపటానికిపూలమాలువేసిఘనంగానివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసీ చందర్ గౌడ్ సర్పంచ్ లు లగ్గాని రమేష్ గౌడ్, భాషబోయిన ఉప్పలయ్య ఎంపిటిసియాస కవిత రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ కోరే బిక్షపతి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ నాయకులు పంజాల వెంకటేష్, సోలిపురం అరుణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఈవీఎం గోదాములను త్రైమాసిక తనిఖీలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకొక్కసారి తనిఖీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈవీఎం గోదాములను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.



వెంచర్లో గ్రామపంచాయతీకి వదిలిన స్థలం రూ.లక్షల్లో అమ్మకం



- పట్టించుకోని గ్రామపంచాయతీ పాలకవర్గం

నవతెలంగాణ- వలిగొండ

మేజర్ గ్రామపంచాయతీ వలిగొండలో స్థానిక వెంచర్లో గ్రామ పంచాయతీకి సర్వేనెంబర్ 300 301 302 405 406 515లలో 5 ఎకరాల 27 గుంటలు భూమిలో వెంచర్ చేశారు అందులో గ్రామపంచాయతీకి 750 గజాలు వదిలిపెట్టారు సర్పంచికి షాడో గా వ్యవహరిస్తున్న ఒక వ్యక్తి కొంతమంది నాయకులు సహకారంతో ఆ వెంచర్లో స్థలాన్ని అక్రమంగా నలుగురు వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు భూమిని రూ లక్షలు అమ్మి సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదే విషయాన్ని మార్చి 29న జరిగిన గ్రామసభలో పట్టణ సిపిఎం నాయకులు ఆ స్థలంపై విచారణ జరిపి బాధ్యులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని స్థానిక సర్పంచిని పంచాయతీ కార్యదర్శిని డిమాండ్ చేసిన విషయం తెలిసింది. ఇదే విషయం ఒక స్థానిక పేపర్లో కూడా వచ్చిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు బుధవారం పంచాయతీ కార్యదర్శి స్పందించి స్థానిక వెంచర్ స్థలాన్ని సందర్శించి ఆ వెంచర్ లో కడీలు నాటిన స్థలాన్ని పరిశీలించి గ్రామపంచాయతీకి వదిలే స్థలాన్ని విక్రయించడం గాని కొనుగోలు చేయడం గాని నేరమని బ్యానర్‌ను, డిమాండ్ నోటీసును వెంచర్లు కట్టడానికి వచ్చారు. వెంటనే షాడో వివరిస్తున్న ఒక వ్యక్తి ఫోన్ చేయగానే ఆ ఫ్లెక్సీ ని అక్కడే వదిలేసి సిబ్బందితో తిరిగి వెళ్లిపోయారు. ఈ విషయంపై సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ స్పందించి స్థలాన్ని గ్రామపంచాయతీ ఆధీనంలోకి తీసుకోకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై విక్రయించిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఆ స్థలములో ఎర్రజెండాలు పాతి గ్రామపంచాయతీకి స్థలాన్ని అప్పగిస్తామని హెచ్చరించారు.

ఫొటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఫోటో సిమిలర్ ఎంట్రీ క్రింద తొలగించిన ఓట్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. బుధవారం ఆయన రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి రవి కిరణ్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఫోటో సిమిలరీ ఎంట్రీ పరిశీలన, బూత్ స్థాయి అధికారుల నియామకం, ఆధార్ నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్



పమేలా సత్పతి వివరిస్తూ జిల్లాలోని 561 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పూర్తిస్థాయిలో 561 మంది బూత్ లెవల్ అధికారులు ఉన్నారని తెలిపారు. మూడు నెలల నుండి వచ్చిన అభ్యంతరాలు, దరఖాస్తులను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆధార్ నమోదు 94.43 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. జిల్లాలలో 2020, 21, 22 సంవత్సరాలకు సంబంధించి ఫేస్-1 కింద 14,750 ఎపిక్ కార్డులు పోస్ట్ ఆఫీసుల ద్వారా పంపిణీ చేసినట్టు తెలిపారు.అక్టోబర్ 2022 నుండి జనవరి 2023 వరకు ఫేస్-2 కింద 13,386 ఎపిక్ కార్డులు ప్రింటింగ్ దశలో ఉన్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

వలిగొండ రూరల్: మండల పరిధిలోని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం నాగారం గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బర్ల నాగార్జున లబ్దిదారులకు పంపిణీచేశారు. తొంట మణెమ్మ రూ.30వేలు, కొంపెల్లి అంజయ్య రూ.12వేలు, కొంపెల్లి బాలమ్మ రూ.6వేలు ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీం, సత్యం, వెంకటేష్, చందు, శ్రీను, శేఖర్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



హాత్ సే హాత్ జోడో యాత్ర సమీక్షా సమావేశం



నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్టలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం హాత్ సే హాత్ జోడో యాత్ర సమీక్షాసమావేశాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అలేరు, భువనగిరి నియోజకవర్గాల ఇన్‌చార్జి కటం ప్రదీప్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ హాత్ సే హాత్ యాత్ర ద్వార ప్రతి మనిషిని కలసి ప్రజా సమస్యలు తెలుసుకునే ధ్యేయంతో యాత్ర కొనసాగుతుందన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను వివరిస్తూ యాత్ర సాగుతుందన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలందరిని మోసం చేసిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చేస్తున్న కార్యక్రమాలు, పిలుపులన్నిటిని ఆలేరు నియోజకవర్గం విజయవంతం చేసి ముందు వరుసలో ఉందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో అన్ని మండలాల నుండి పెద్ద మొత్తంలో సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మేంబర్ అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఈరసారపు యదగిరిగౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ, వెంకటస్వామి, ఎంపీ పిలు, జడ్పిటిసి, ఎనిమిది మండలాల నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల చైర్మెన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో గ్రీన్‌గ్రోవ్ పాఠశాల 2023 పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలతో వేదిక సందడిగా మారింది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులంతా మంచి ప్రవర్తన కలిగి ఉండి, ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులు, గురువులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ సతీశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టణ సమస్యలపై ఫ్లోర్ లీడర్ ప్రమోద్‌కుమార్ ఆగ్రహం

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పట్టణకేంద్రంలో నెలకొన్న సమస్యలపై కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆగ్రహం వ్యక్తంచ ఏశారు. బుధవారం పురపాలక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ పాలకవర్గం ఏర్పాటు అయినప్పటి నుండి పార్టీలకతీతంగా గౌరవ కౌన్సిలర్ల ఆత్మాభిమానం దెబ్బతిందన్నారు. కనీసం చిన్న చిన్న పనులైన లైట్లు పారిశుభ్రత నీటి సరఫరా తన ప్రజల చిరకాల వాంఛ అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఏర్పాటులో వీధి కుక్కలు, కోతులు, పందుల నివారణలో కూడా కౌన్సిలర్లు విఫలయ్యారనే అపవాదు మోస్తున్నామన్నారు. పూర్తిగా మున్సిపల్ చైర్మెన్ కమిషనర్లు వహించాలని కౌన్సిలర్స్ గౌరవాన్ని కాపాడే బాధ్యత పాలకవర్గంలోని అధికార పార్టీకి చెందిన వారిదేనన్నారు.ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమయం పట్టణానికి కేటాయించాలన్నారు. పట్టణంలోని పహాడి నగర్ కు చెందిన బాలునిపై ఇది కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడం పట్టణానికి ఒక మచ్చ లాంటిదన్నారు భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆ కుటుంబానికి సరైన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడిగల రేణుక ప్రదీప్, ఖైరంకొండ వెంకటేష్, తంగేళ్లపల్లి శ్రీవాణి, పచ్చర్ల హేమలత జగన్, వడిచర్ల లక్ష్మీ కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -రామన్నపేట

విద్యుత్ ఉద్యోగుల సమస్యల సాధన కోసం తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి చేపట్టనున్న విద్యుత్ ఉద్యోగుల సమ్మె వాల్ పోస్టర్ ను బుధవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గంగుల సోమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్స్ అయిన వేతన సవరణ-2022, ఈపిఫ్ టూ జీపీఫ్, ఆర్టిజన్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి రావలసిన అన్ని సౌకర్యాలను కల్పించి, వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తబత్తిని శ్రీనివాస్, యమ్ఏ మోసిన్, బాలగొని మత్యగిరి, పగడాల వేణు, బాల నర్సింహ, గంగాపురం శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మోటే యాదగిరి, ఎండి చాంద్, శ్రీకాంత్, కొమ్ము సైదులు, నాగమణి, సువర్ణ, కల్పన, తదితరులు పాల్గొన్నారు.



పాడి రైతులు విద్యుత్ నిబంధనల ప్రకారం మీటర్లు బిగించుకోవాలి

- విద్యుత్ ఏఈ శ్రీనివాస్

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణ,మండల పరిధిలోని పాడి రైతులు సోప్ప గడ్డి కట్ చేసే యంత్ర పరికరం , షాప్ కట్టర్ వినియోగం కోసం ప్రభుత్వ,విద్యుత్ శాఖ నిబంధనల మేరకు మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆలేరు మండల విద్యుత్ ఏఈ వి.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయం ఆవరణలో మాట్లాడారు. పాడి రైతుల షెడ్డు పశువుల, ఆవులు కెపాసిటీ మేరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. స్లామ్ స్క్వేర్ ఇండస్ట్రీస్ సర్టిఫికెట్ ఉన్నట్లయితే కేటగిరి నాలుగు వర్తిస్తుందన్నారు. పాడి రైతులు డెయిరీ పెద్ద ఎత్తున నిర్వహిం చినట్లయితే కమర్షియల్ యాక్ట్ ప్రకారం విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్టు తెలిపారు. రైతులు ఈ విషయాలు గమనించాలని కోరారు. విద్యుత్ అధికారులకు సహకరించాల న్నారు.సందేహాల నివృత్తి కొరకు స్థానిక విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.





మంచిర్యాలలో సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -భువనగిరి

ఈ నెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరగబోయే సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలన్ని కాంగ్రెస్ జిల్లాఅధ్యక్షులు కుంభం అనిల్ కుమార రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామిక పాలన అందించడంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, ప్రజా ఉద్యమాలను అణచివేస్తునా రన్నారు. ఈ నెల 14న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే సత్యాగ్రహ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎంఎస్‌యూఐ నాయకులు బారి ఎత్తున హాజరై విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఇంచార్జి ప్రదీప్ గౌడ్, టీపీసీసీ డెలికేట్ తంగళ్ళపల్లి రవికుమార్, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, వలిగొండ జెడ్పీటీసీ అనంతరెడ్డి ,నూతి రమేష్, స్థానిక కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, సలావుద్దీన్, ఎంపీటీసీ శివానంద్, పచ్చర్ల జగన్, ఆదినారాయణ, స్థానిక నాయకులు పిట్టల బాలరాజ్, అంగడి నాగరాజ్, ఎడ్ల శీను, గుర్రాల శీను, హరిప్రసాద్ లు పాల్గొన్నారు.

ఆలేరు మున్సిపల్ చైర్మెన్‌ను పరామర్శించిన మహిళలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యను పీర్జాదిగూడలో బుధవారం మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మహిళలు, పట్టణ అధ్యక్షురాలు సీసా మహేశ్వరి ఆధ్వర్యంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తొందరగా ఆరోగ్యంగాకోలుకోవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మెన్‌ను పరామర్శించిన వారిలో 12వ వార్డు అధ్యక్షురాలు చీమ్మి భాగ్యలక్ష్మి, 10 వార్డు అధ్యక్షురాలు జూకంటి భాగ్య,12 వార్డు మహిళలు పత్తి అరుణ, ఆలేటి ఉదయ, బోడ శ్రీలత, అంబాల భాగ్య, అంబాల బాలమణి తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న భూ నిర్వాసితుల ఆందోళన

యాదగిరిగుట్ట రూరల్:

బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండా గ్రామస్తులు రిజర్వాయర్ కట్టపై చేస్తున్న ఆందోళన సోమవారం కొనసాగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు, ఇళ్ల నష్టపరిహారం, భూమి నష్టపరిహారంతో పాటు దాతరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 294 సర్వే నెంబర్ లో లేఅవుట్ చేసి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, మోహన్, దసిరం నాయక్, గ్రామస్తులం పాల్గొన్నారు.

అవగాహనా బైకు ర్యాలీ

నవతెలంగాణ - భువనగిరి

అంబేద్కర్ 14 జయంతిని పురస్కరించుకొని రాజ్యాంగ,పౌర హక్కుల విధుల అంశంపై అవగాహన కల్పించడం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కోర్టు సముదాయం నుండి రాయగిరి ఎక్స్ రోడ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికారి సంస్థ అధ్యక్షులు,ప్రధాన న్యాయమూర్తులు వి.బాల భాస్కరరావు, కే.దశరథ రామయ్య నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రభుత్వ న్యాయవాదులు నాగారం అంజయ్య, ఉపాధ్యక్షులు న్యాయవాదులు కుక్కదువ్వు సోమయ్య, రాజశేఖర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి,విజయభాస్కర్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఉమా శంకర్ రావు,హరినాథ్, కొడారి వెంకటేష్,వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక వరం



తుర్కపల్లి: ఇండ్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక వరమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒకటని అన్నారు. ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలతో నిర్మించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తుందని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్మించిన 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గాను మండల కేంద్రానికి చెందిన 176 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అందులో 29 మంది అర్హులను అధికారులు పారదర్శకంగా గుర్తించి వారికి ఇండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, తహసిల్దార్ బ్రహ్మయ్య ,రోడ్లు భవనాల శాఖ ఈఈ శంకరయ్య, పీఏసీఎస్ చైర్మెన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి రైతుబంధు మండల కన్వీనర్ శెట్టి నరసింహులు, ఎంపీటీసీలు బో రెడ్డి వనజ హనుమంత రెడ్డి ,గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ తలారి హేమలత శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, ములకలపల్లి సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఏఈ రవికుమార్ ,మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జోలికొస్తే ఊరుకునేది లేదు

నవతెలంగా- హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం లీకేజీల పేరుతో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని, విద్యార్థుల నిరుద్యోగుల జోలికి వస్తే ఊరుకునేది లేదని టీజేయూ జిల్లా అధ్యక్షుడు మంద్ర మల్లయ్య, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు . బుధవారం స్థానిక కిరాణా సంఘం భవనంలో జరిగిన అఖిలపక్ష పార్టీల సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు నోటిఫికేషన్ లీకేజీల వల్ల అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. పరీక్ష పేపర్ల లీకేజీలు ప్రభుత్వ వైఫల్యం వల్లేనన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ ఉచిత భోజన వసతులతో పాటు నెలకు రూ.5 వేల ఉపకార వేతనం అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కష్టాల శ్రావణ్, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మండల వెంకటేశ్వర్లు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం.చంద్రరావు, బెల్లంకొండ గురువయ్య, చందు నాయక్, శీతలరోశపతి, సుబ్బుగౌడ్, నవీన్ పాల్గొన్నారు.

దేశం గర్వించేలా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

నవతెలంగాణ-తిరుమలగిరి

భారతదేశానికి వన్నె తెచ్చేలా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర రాజధాని నడిబొడ్డున నిర్మించడం గర్వించదగ్గ విషయమని బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య అన్నారు.బుధవారం ఆయన సీఎం కేసీఆర్‌కు, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో కేసీఆర్ చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోతారన్నారు.

బీజేపీకో హటావో దేశ్ కో బచావో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తిరుమలగిరి

సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఇంటింటికి సీపీఐ ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో బీజేపీకి హటావో దేశ్ కో బచావో కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలంటూ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ ఈనెల 14 హైదరాబాదులో మొదలైన ఈ యాత్ర చివరగా మే 14న కొత్తగూడెం మహాసభతో ముగుస్తుందన్నారు.తుంగతుర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో ప్రజా చైతన్య యాత్ర 16 వ తారీకు నుండి 17 వ తారీకు వరకు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి తిప్పిరాల శ్రీకాంత్, కనుక అశోక్, ఎండి ఇక్బాల్, సుంచు సత్తయ్య,నాగులగాని మల్లయ్య ఎల్లంల కొమురయ్య,కె అంజయ్య ఎండి ఫయాజ్, ముత్యాల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ ప్రారంభించాలి

నవతెలంగాణ-మోతె

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ ప్రారంభించాలని ఎంపీడీవో వెంకటచారిని, ఎంపీఓ హరిసింగ్‌నాయక్‌ను పంచాయతీకార్యదర్శులు కోరారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు వారిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని అధికారులకు తెలిపారు.అప్పటివరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, నగేశ్, నాగరాజు, సొందు, మోహన్, సురేష్, తిరుపతి, దేవేందర్, కవిత, సింధు, సౌమ్య పాల్గొన్నారు.



యువతకు పాజిటివ్ దృక్పథం అలవడాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

విద్యార్థి యువత పాజిటివ్ దృక్పథాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.తద్వారా ఉన్నతశిఖరాలను అధిరోహించడం సులభ తరమౌతుందని ఆయన యువత కు ఉద్బోధించారు.బుధవారం ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 2,3,4లలో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు ఆయన స్టడీ మెటీరియల్ అందజేశారు.విద్యార్థి యువతలో ఆత్మస్థైర్యం ఇనుమడింప చేసే విదంగా తనదైన శైలిలో ఆయన ప్రత్యేక క్లాస్ తీసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం బోధించే నిపుణుడినిమై మరిపించే రీతిలో సాగిన మంత్రి జగదీశ్‌రెడ్డి ఉపోద్ఘాతం నిరుద్యోగ యువతను మంత్రముగ్దులను చేసింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్‌కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చినశ్రీరాములు, డీఎస్‌సీడీఓ దయానంద రాణి, స్టడీ సెంటర్ ఇన్‌చార్జి చిట్టిపాక శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం పట్టణపరిధిలోని తమ్మర, మండల పరిధిలోని ఎర్రవరం గ్రామాలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు.దేశంలో తెలంగాణ రాష్ట్రం మినహా ఏ రాష్ట్రంలో కూడా రైతులు పండించిన పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయడం లేదని రైతుల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధరలకు. కొనుగోలు చేసి రైతు బాంధవుడిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు ఆవుల రామారావు,నలజాల శ్రీనివాస్, వైస్‌చైర్మెన్లు బుడిగం నరేష్, కొప్పుల సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్ సామినేని నరేష్, అల్వాలపురం సర్పంచ్ శోభారాణి, స్థానిక డైరెక్టర్ కమతం వెంకటయ్య, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, గుండపునేని ప్రభాకర్‌రావు చంద్రమౌళి, దేవాలయ చైర్మెన్ కనగాల శ్రీధర్, బొల్లుప్రసాద్, సీఈవోలు హుస్సేన్, మంద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గరిడేపల్లి :ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.మండలంలోని రాయినిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో కీతవారిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేందాన్ని పీఏసీఎస్ చైర్మెన్ ముప్పారపు రామయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ రామనాథం, డైరెక్టర్లు ఎర్రబోలు పుల్లారెడ్డి, జుట్టుకొండ సత్యనారాయణ, మంగళగిరి కృష్ణ, బానోత్



గరిడేపల్లిలో...

సైదులు, చనగాని సాంబయ్య, వీరస్వామి, సుకన్య, పెమ్మగని వెంకటేశ్వర్లు,దాసరి నర్సమ్మ, కడప రజిత, పోటు నాగేశ్వరరావు , సీఈవో కాత్రేవుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతుబాంధవుడు సీఎం కేసీఆర్ అని ఎంపీపీ నెమ్మాదిభిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు.మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం మండలంలోని అనాజిపురం గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని బుధవారం డీఆర్‌డీఏ



కోదాడలో...

పీడీ సుందరికిరణ్‌కుమార్‌తో కలిసి వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల నాణ్యమైన కరెంట్, సాగు నీరిచ్చి పంట పండిన తర్వాత రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా రైతులకు సొంత గ్రామాల్లో కొనుగోలుకేంద్రాలను నెలకొల్పి మద్దతు ధర అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనన్నారు.డీఆర్డీఏ పీడీ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని 17 శాతం తేమ, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. రైతులు ముందుగానే ఆధార్ కార్డు పొలం పాస్ పుస్తకం తీసుకువచ్చి ఓటీపీ తీసుకున్న తర్వాతే దాన్యం కాంట వేయడం జరుగుతుందని రైతులకు వివరించారు. సింగారెడ్డిపాలెం, దూపహడ్, భక్తాలాపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలుకేంద్రాలను తహసీల్దార్ శేషగిరిరావు ప్రారంభించారు.దూపహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రం వద్ద టెంటు ఏర్పాటు చేయకపోవడంతో టెంటు, తాగునీరు ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చెన్ను శ్రీనివాసరెడ్డి, ధరావత్ భిక్షం, షేక్ షరీఫుద్దీన్, ఓంకారం, ఎంపీటీసీ గద్దల నాగరాజు, ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఏపీఎం అజయ్‌కుమార్, ఏఓ కృష్ణసందీప్, ఆర్‌ఐలు సుందరి మట్టయ్య, దైద స్వప్న, ఇన్‌చార్జి ఎంపీఓ చెరుకుపల్లి జానయ్య, ఏఈఓలు కారింగుల గోపి, మనోజ్, సంధ్య, సీసీలు చెన్నయ్య, సైదులు, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సోమయ్య, వివిధ గ్రామాల సంఘబంధం అధ్యక్షురాళ్లు, వీబీకేలు, నిర్వాహకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని లింగగిరి, అమరవరం,గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను ఎంపీపీ గూడెపు శ్రీను, జెడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డిలు ప్రారంభించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన తేమలేని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొచ్చి రైతులు ప్రభుత్వం అందించిన మద్దతుధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగగిరి, అమరవరం పీఏసీయస్ చైర్మన్లు, కట్టా గోపాల్‌రావు, అన్నెం శౌరెడ్డి, సర్పంచ్‌లు కర్నాటి అంజిరెడ్డి,గుజ్జుల సుజాత అంజిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మీ, సీఈఓలు మంత్రిప్రగడ జనార్దన్, సైదులు, రైతులు పాల్గొన్నారు.

పటేల్ రమేశ్‌రెడ్డిని విమర్శించడం మానుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

బీజేపీ ఒక ప్రతిపక్షంగా అధికారపక్షం మీద పోరాడకుండా కాంగ్రెస్ నాయకులు పటేల్ రమేశ్‌రెడ్డిపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని ఆ పార్టీ మండల నాయకులు ఎల్క నర్సిరెడ్డి అన్నారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి, పటేల్ రమేశ్‌రెడ్డికి ప్రజల్లో ఆదరణను చూసి నాయకులు తట్టుకోలేక పోతున్నారన్నారు.సంకినేని వెంకటేశ్వరరావు, రమేష్‌రెడ్డిని వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.రానున్న ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-పాలకవీడు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని ఎంపీపీ భూక్యాగోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు.జూనియర్ కార్యదర్శుల సంఘం నుంచి ఎంపీడీవో, ఎంపీఓ అధ్యక్షతన వినతిపత్రం అందుకున్న ఆయన మాట్లాడారు.గ్రామంలోని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో కీలకంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలను ప్రభుత్వం గుర్తించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేసి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు సాధించడంలో కార్యదర్శులు ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు నరేందర్, ప్రధానకార్యదర్శి బాబు, సైదానాయక్, వినయ్, రవిచంద్ర, గీత, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన డీఎంహెచ్‌ఓ

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీపరిధిలోని నాల్గోవార్డులో రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని డీఎంహెచ్‌ఓ కోటాచలం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున అరోగ్య పట్ల ప్రజలు



శ్రద్ధతీసుకోవాలన్నారు.ఉదయం 10 గంటల లోపు మరియు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని తెలిపారు.దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో ప్రజలు కోవిడ్ నియమ నిబంధనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాలోతు బిచ్చునాయక్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ కోరారు.బుధవారం మున్సిపల్ పరిధి మాలిపురం 13వ వార్డులో ఐకేపీ, మెప్మా ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలను సద్విని చేసుకోవాలని, రైతుల పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు మద్దతు ధర పొందాలన్నారు. అన్నారు. పండించిన ధాన్యాన్ని క్వింటాకు ధర ఏ గ్రేడుకు రూ.2060, బీ గ్రేడ్ రూ.2040 చొప్పున మద్దతు ధర నిర్ణయించిందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా



నేరుగా కొనుగోలుకేంద్రాలకు రైతు పాసుబుక్, బ్యాంక్ అకౌంట్, ఆధార్‌జీరాక్స్ కాపీలను తీసుకొని వెళ్లి ధాన్యాన్ని విక్రయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీను, కౌన్సిలర్స్ శ్రీలత, సరిత, ప్రియలత, తహసీల్దార్ రమణారెడ్డి, ఏవో వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బిక్షమయ్య గౌడ్ తల్లి సంతాప సభకు హాజరైన బీఆర్ఎస్ మండల నాయకులు

నవతెలంగాణ-రాజాపేట



ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ తల్లీ సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె దశదిన కర్మ సంతాప సభకు మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నా గిర్తి రాజిరెడ్డి, సర్పంచ్ గోపిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఉప్పలయ్య,ఆంధ్రప్రభ రిపోర్టర్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్: ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తల్లి బూడిద సత్తమ్మ దశదినకర్మకు టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వల్లపు విజయ్, గాజుల నవీన్, దోసపటీ హరీష్, శేషు, మోతే మనోహర్, నాగారం నరేష్, బట్టు అనంద్, రాజు పాల్గొన్నారు.

నిదాన్‌పల్లిలో కంటి వెలుగు

రామన్నపేట: మండలంలోని నిదాన్ పల్లి గ్రామంలో బుధవారం కంటి వెలుగు వైద్య శిబిరంను గ్రామ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిపంపుల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, క్యాంప్ వైద్యాధికారి డాక్టర్ చాందస్వి, వైద్య సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ నరేష్ కుమార్, అంగన్వాడిలు, వి బి కేలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ఆలేరుటౌన్ :ఆలేరు పట్టణానికి చెందిన ఎమ్మె బాలకిషన్ తండ్రి బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-02 బ్యాచ్ ఆధ్వర్యంలో 21,500 రూపాయల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పంతం కృష్ణ,సిరిగిరి విద్యాసాగర్,టౌన్ ప్లానర్ చందు,గంజి వెంకటేష్, శ్రావణ్, అజయ్ పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష్మీకి నివాళులు

ఆలేరురూరల్:మండలం లోని వర్టురు గ్రామానికి చెందిన ఊదరి లక్ష్మి అనారోగ్యంతో మరణించింది. ఆమె మృతదేహాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సుదగాని రామదాసు, కొల్లూరి అశోక్ ,గువ్వ హుస్సేన్ ,పల్లె నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వీరవెల్లి, ముస్త్యాలపల్లి స్టాపుల వద్ద బస్సులు ఆపాలని వినతి

భువనగిరిరూరల్ :మండలంలోని వీరవెల్లి, ముస్త్యాలపల్లి, చీమల కొండూరు గ్రామాలలోని బస్టాప్ ల వద్ద బస్సులు ఆపాలని కోరుతూ ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, సర్పంచ్ గంటే పాక యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. స్కూల్ పిల్లలకు బస్సులు అవ్వకపోవడం వలన సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

ప్రింటర్ జిరాక్స్ మిషన్ అందజేత

ఆలేరు రూరల్:మండలంలోని మందనపల్లి గ్రామస్తులు బీఆర్‌టీయూ పెయింటర్ సంగం రాష్ట్ర అధ్యక్షులు వంగ కిషన్ బుధవారం భువనగిరి కార్మిక ఆఫీసులో ప్రింటర్ జిరాక్స్ మిషన్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందుల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి దశరథ, గౌరవాధ్యక్షులు రామచందర్ ,పుల్లూరు రవి, బిక్షపతి, రాజు ,రామచందర్ ,భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

రాజాపేట :రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో కొండూరి సిద్ధులు భార్య కొండూరి భాగ్యమ్మ ఇటీవల మృతిచెందింది. ఆమె కుటుంబానికి బుధవారం తెలంగాణ యువసేన ఆధ్వర్యంలో క్వింటా బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు మోత్కుపల్లి నవీన్, ఎడ్ల శ్రవణ్ రెడ్డి, ప్రవీణ్ ,ప్రశాంత్ మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మదర్ బాబా దర్గా ఉరుసుకు ఆహ్వానం

ఆలేరు రూరల్ :మండలంలోని శర్బనాపురం గ్రామంలో జిందేశా మదర్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలకు హాజరు కావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను బుధవారం వారి నివాసంలో పూజారి బోడ బాబు కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ నరేష్, ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్ ,నాయకులు సిరిగిరి సారయ్య, సైదాపురం సురేష్ ,బోడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంబరాలు



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండల పరిధిలో వివిధ గ్రామాలలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగు సంవత్సరాలు ప్రొహిబిషన్ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల ప్రొహిబిషనల్ పీరియడ్‌ను పూర్తి చేసుకున్నందుకు వెంటనే రెగ్యులర్ చేయాలని ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్న వారిని జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మార్చాలని ముఖ్యమంత్రికి మనవి చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మహేందర్ ,మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, ఇందిరా, శ్రీలత ,మీనా ,రాహుల్ రెడ్డి ,స్వప్న, కనకరాజు, సర్వర్ నాయక్ ,తిరుమల చారి, రామకృష్ణ ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కో హఠావ్ దేశ్ కో బచావ్‌నినాదంతోఇంటింటికి సీపీఐ

నవతెలంగాణ -భువనగిరి



బీజేపీ కో హఠవ్ దేశ్ కో బచావ్ నినాదం తో ఇంటింటికి సీపీఐ వెళుతుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం ముందు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 నుంచి మే 14 వరకు బీజేపీ కో హఠావ్ దేశ్ కో బచావ్ పేరుతో దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రధాని మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల వలన దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను దేశ సమైక్యత సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి గుండ్ల లక్ష్మయ్య సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు ముదిగొండ బసవయ్య, చొప్పరి సత్తయ్య, జహంగీర్, చిక్క నరసయ్య పాల్గొన్నారు.

ఐలూ ఆధ్వర్యంలో శోభన్ బాబుకు సన్మానం



నవతెలంగాణ- రామన్నపేట

స్థానిక బార్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనా పి.శోభన్ బాబును ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రామన్నపేటలో బార్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, కొత్త కోర్టు భవనం ప్రారంభించి, ప్రిన్సిపల్ జూనియర్, అడిషనల్ జూనియర్స్ సివిల్ కోర్టుల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసే విధంగా కృషి చేయాలన్నారు. అధ్యక్షుడు శోభన్ బాబు మాట్లాడుతూ సమస్యలను సంబంధిత జిల్లా కోర్టు, రాష్ట్ర కోర్టుల న్యాయమూర్తులకు విన్నవించి వెంటనే పరిష్కారమయ్యే విధంగా క్రృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిపి ఉయ్యాల హనుమంతు గౌడ్, ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, గాలి లింగయ్య, యాదాసు యాదయ్య, సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్‌పాసులను సద్వినియోగం చేసుకోవాలి


- **ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

వికలాంగులు ఉచిత బస్సు పాసులను సద్వినియోగం చేసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 13o 10 గంటలకు ట్రై డై ఫంక్షనల్ వికలాంగులకు ఉచిత సిటీ బస్సు, , డిస్ట్రిక్ బస్ పాస్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆధార్ జిరాక్స్ వికలాంగుల సబ్ టికెట్స్ వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రై అండ్‌డై అధ్యక్షులు తడక రమేష్, ఎన్పీఆర్డీ మండల మండల అధ్యక్షులు ఏర్పుల శివయ్య మండల కార్యదర్శి చుక్క నరేష్ మున్సిపాలిటీ గౌరవాధ్యక్షులు చరక ఆనంద్, మున్సిపాలిటీ అధ్యక్షులు బిక్షపతి ,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అందే శేఖర్, మండల ఉపాధ్యక్షులు కాసుల మల్లేష్ గౌడ్ ,మండల సహాయ కార్యదర్శి మధు ,బస్ పాస్ ఇన్‌చార్జి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

యాదగిరిని పరామర్శించిన గొంగిడి దంపతులు

నవతెలంగాణ- వలిగొండ రూరల్



మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన బుంగపట్ల యాదగిరి కూతురు భావన(కుట్టి) ఇటీవల మృతిచెందింది. కుటుంబాన్ని ప్రభుత్వ విప్ గొంగడి సునీత, డీసీసీబీచైర్మెన్ గొంగడి మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సందర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, వాకిటి అనంతరెడ్డి, యాస రంగారెడ్డి, గరిస రవి, బోళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, కాసుల వెంకన్న, స్థానిక నాయకులు దేశి రెడ్డి వీరారెడ్డి, మేరెడ్డి రామలింగారెడ్డి, బుంగపట్ల శ్రీశైలం, కేశ బోయిన సతీష్, తదితరులు పాల్గొన్నారు.

రివార్డు అందుకున్న తుర్కపల్లి ఎస్సై రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ -తుర్కపల్లి

గరిష్ట శిక్షా రేటును సాధించడమే లక్ష్యంగా పని చేసిన అధికారులకు రివార్డులు అందజేశారు. తార్నాక లోని ఐఐటి సంస్థలో నిర్వహించిన రాచకొండ రివార్డు మేళ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ డి ఎస్ చౌహన్ చేతుల మీదుగా తుర్కపల్లి మండల ఎస్సై రాఘవేందర్ గౌడ్ రివార్డు అందుకున్నారు. నేర పరిశోధన దర్యాప్తులో నేరస్తులకు శిక్ష పడే లక్ష్యంగా పనిచేయడంతో,సామాన్య ప్రజల పట్ల నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టకుండా, నేరం ఎవరు చేసిన నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చట్టప్రకారం శిక్షలు పడేలా చేసినందుకు తుర్కపల్లి మండల ఎస్సై రాఘవేందర్ గౌడ్,తో పాటు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ యాదవ్,సురేష్,అశోక్ లు ఈ రివార్డు అందుకున్నట్లు తెలిపారు.



కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మైలారిగూడెం లో బుధవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కాదూరి రజిత శ్రీశైలం ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రతిష్టాత్మకమైన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రేపాక మౌనిక, వార్డు సభ్యులు దయ్యాల మల్లేష్, బ0డి అయిలమ్మ, బ0డి వీరమ్మ, గౌడ రమా, కాదూరి అనిత, పంచాయితీ కార్యదర్శి కోకల పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో గురువారం నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఆ పార్టీ నాయకులు సిలివేరు మధు కోరారు. బుధవారం మండలంలోని కునూరు గ్రామంలోనీ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు ముల్లె నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి పోల ప్రవీణ్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు కంకల మహేష్, మండల యువజన నాయకులు సుబ్బురు బీరప్ప, వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికారమే లక్ష్యం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా చట్టసభలో బీసీ రిజర్వేషన్ల కొరకు తెలంగాణ బీసీ పరిరక్షణ సమితి పోరాటం చేస్తుందని ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొలనుకొండ గ్రామ నివాసి భీమ గాని హరిబాబు తెలిపారు. .బుధవారం ఎస్వీ హోటల్లో కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ పరిరక్షణ సమితి ప్రారంభోత్సవ సభకు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ సమితి సభ్యులు మధ్యబోయిన ఉప్పలయ్య, రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని వైఎస్ఆర్ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు జల్లేపల్లి వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్నలు అన్నారు.పార్టీ అధినేత్రి షర్మిలమ్మ పిలుపుమేరకు బుధవారం అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ సమస్య ఎక్కువ ఉందని, జిల్లాలో ప్రైవేట్ కంపెనీలు అందికంగా ఉన్నా జిల్లా నిరుద్యోగులకు కనీసం ప్రైవేటు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇతర రాష్ట్రాల వారికి కంపెనీలలో ఉద్యోగాలు ఇస్తున్నారని , దీనిపై కలెక్టర్ దృష్టి సారించి నిరుద్యోగులకి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను తీసుకోవాలని కోరారు. ఈ కార్యాక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిపాల వేణుయాదవ్, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు డేగల రమేష్, గోరంట్ల సంజీవ,ఎండి రఫీ, తిప్పాల సతీష్, ఎండి బాబా, వేణుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ సర్కారు తెలంగాణలో అమలు చేస్తున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.కుడకుడ, కోమటికుంటకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 100 మంది యువకులు, బీఆర్ఎస్ నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అభి వృద్ధి, సంక్షేమ పథకాలను రెండు కండ్లలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వాన్ని మరింతగా బలోపేతం చేయడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం శు భపరిణామమన్నారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకుంటానని, నూతనంగా చేరిన ప్రతి ఒక్కరికీ మంత్రి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సజన్ కుమార్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది రక్తదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేష్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మాట్లాడారు.యువత సేవ కార్యక్రమాలు పెద్దఎత్తున చేయాలని,ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుండెపురి ఎంపీటీసీ జుమ్మిలాల్,కాంగ్రెస్‌మండల నాయకులు ప్రేమ్‌ప్రసాద్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకులు పేరాల నరేష్,బొండ్ల వంశీ, మహేష్, కందుకూరి సంతోష్, గణేష్, కుమార్,ముదిరాజ్,యశ్వంత్,చంటి, శారు,నవదీప్,మణి,పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రానికి దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అంగన్వాడీ కేంద్రానికి దాతల సహకారం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు.బుధవారం జిల్లాకేంద్రంలోని 35వ వార్డులో గల రాజారాం కాలేజీ ప్రక్కన గల అంగన్వాడీ కేంద్రానికి దాతలు చిన్నారులకు క్రీడా వస్తువులు, వంట పాత్రలు, కూలర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీకేంద్రాన్ని చిన్నారులతో పాటు, గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రానికి దాతలు ముందుకొచ్చి రూ.40 వేల విలువ గల సామగ్రిని అందజేయడం అభినంద నీయమన్నారు.ఈ కార్యక్ర మంలో డీడబ్యూఓ జ్యోతిపద్మ, కౌన్సిలర్ శ్రీవిద్య కరుణాకర్, జమ్మిగడ్డ సెక్టార్ సూపర్వైజర్ దాసరి నగితా, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్ కే సైదులు, వార్డు నాయకులు వంగూరిదానియేల్, టీచర్ బంగారు పద్మ, ఆయా ధనమ్మ విరాళ దాతలు రెడ్డి మల్లవీరయ్య, కమలమ్మ, పాప బుడేహనీఫా, గౌసియాభాను, మైబెల్లి జాన్సి, శ్రీపాద గోవిందమ్మ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



సస్పెండ్ అయినా తీరు మారలేదు...!

- బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఇష్టారాజ్యం
- ప్రతిదానికో రేట్
- కరువు పని డబ్బులో కక్కుర్తి,పెన్షన్‌లో కటింగ్‌లు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని ఒక బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తీరు ఇష్టారాజ్యంగా మారింది.గతంలో ఒకసారి సస్పెండ్ అయినా ఆయన తీరులో మాత్రం ఏ మాత్రం మార్పు రాలేదు.ఏంటే, ఒసేయ్, ఒరేయ్ ఈ విధంగా పెన్షన్, కరువు పని డబ్బులకు వచ్చిన ప్రజలను పిలుస్తూ శాషిస్తున్నాడు.ఆయనకు నమస్తే పెట్టకపోతే వారం తిరిగిన డబ్బులు ఇయ్యడంట.అంతే కాక ఇచ్చే డబ్బులో కటింగ్‌లకు కూడా పాల్పడతాడని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఉదాహరణకు కరువు పని డబ్బు రూ.570 పడితే రూ. 70 కట్ చేసి రూ.500 ఇస్తాడని ఇదేమిటని ప్రశ్నించినా సమాధానం ఉండదని ప్రజలు చెప్తున్నారు.ఐదు గ్రామ పంచాయతీలకు ఆయనే పోస్ట్‌మాస్టర్ కావడంతో ఆయా గ్రామాల ప్రజలను దోచుకుంటున్నాడని వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు వచ్చే పెన్షన్ డబ్బులో కూడా కక్కుర్తి చూపిస్తూ పైన వచ్చే రూ.16 ఇవ్వడం లేదని తెలిసింది అంతేకాక కొత్త పెన్షన్ వచ్చిన వారి నుండి మనిషికి రూ.200 కట్ చేసుకొని ఇచ్చాడని కొత్త పెన్షన్‌దారులు తెలిపారు. ఇవి మాత్రమే కాక పండుగ వస్తే మామూలు పేరు చెప్పి కటింగ్‌లు,నెట్ సరిగా రాట్లేదని మిషన్ కొనాలని కటింగ్‌లు చేస్తాడట. ఇదేమిటని ప్రశ్నిస్తే డబ్బులు పడలేదని ఇంటి చుట్టూ తిప్పుతాడని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేశారు.నేటికి ఆయన పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి.ఇకనైనా ఉన్నతాదికారులు ఫిర్యాదులకు స్పందించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందేమరీ!



రూ.16 ఇస్తలేడు
పాలకూరి పార్వతమ్మ-నాగులపహాడ్

పెన్షన్‌లో పైన వచ్చే రూ.16 ఇయ్యడు.గట్టిగా అడిగితే రూ.10 ఇస్తాడు.అది కూడా ఒకటి రెండు నెలలు ఇస్తాడు.మళ్ళీ ఇంగా ఎప్పటి బాపతే.

కొత్త పెన్షన్‌లో రూ. 200 కట్ చేసిండు
నంద్యాల కమలమ్మ



నాకు ఈ మధ్యే ప్రభుత్వం పెట్టిన కొత్త పెన్షన్‌లో పేరు వచ్చింది.ఫస్టు సారి ఇచ్చేటప్పుడు రూ.200 కట్ చేసి ఇచ్చిండు.

పిలకలు ఇయ్యడు - బూరుగు మట్టమ్మ



కరువు పని డబ్బులలో పిలకలు ఇయ్యడు. రూ.570 పడితే రూ.500 ఇచ్చి రూ.70 ఇయ్యడు. గట్టిగా అడిగితే ఏడ కష్టపడి సంపా దించినవని అంటడు.



విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేత అభినందనీయం

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసే అందుకు భోజన ప్లేట్లను పంపిణీ చేయడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు నన్నే పోయిన సోమయ్య అన్నారు బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 85 మంది విద్యార్థులకు బి అర్ ఎస్ శాఖ అధ్యక్షుడు పులుసు లింగం మల్లయ్య తన కూమార్తె కార్తిక ఆర్థిక సహాయంతో పాఠశాల విద్యార్థులకు సరిపడా భోజనం ప్లేట్లను అందజేశారు, దాతల సహకారంతో చాలా సమగ్ర అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుఎండీ అజీమొద్దిన్ జలగం క్రాంతి ప్రభ. శ్రావణ్ బిక్షం విద్యార్థులు పాల్గొన్నారు.



నిరుపేదలకు మంత్రి జగదీశ్‌రెడ్డి ఆపన్నహస్తం

నవతెలంగాణ-సూర్యాపేట

దూరజ్‌పల్లి శివారు లోబుధవారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిధిగా రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరయ్యారు. కారు దిగి దిగగానే ఆ ప్రక్కనే ఉన్న పూరి గుడిసెల చెంతకు చేరారు.అనుకోని అతిథి ఇంటి ముందు ప్రత్యక్షం కావడంతో ఆ నిరుపేదలకు నోట మాట రాలేదు.మంత్రి స్వయంగా కల్పించుకుని వారి వారి ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ప్లాస్టిక్ సామాను అమ్ముతూ జీవనం సాగిస్తున్న వారి పేదరికాన్ని విని చలించిపోయిన మంత్రి వారికి ఇండ్ల నిర్మాణాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.అక్కడికక్కడే నిర్మణానికిగాను రూ.3 లక్షలు తక్షణమే మంజూరు చేయాలంటూ జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. అనుకోని అతిధి ఇంటి ముందు ప్రత్యక్షం కావడమే ఒక వరమైతే అడిగిన వెంటనే ఆర్థిక పరిస్థితి తెలుసుకుని చలించి పోయి వరాలు ప్రకటించడం తో మంత్రి ఔదార్యం పట్ల ఆ నిరుపేదల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.మొత్తం మీద దూరజ్ పల్లి శివారు లో జరిగిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిధిగా మంత్రి హాజరు కావడమే తమకు మేలు చేసిందనుకుంటే ఆయన తోడ్పాటుతో సొంతింటి కల సాకరమౌతున్నందుకు పట్టరాని ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఆవుల అంజయ్య,శ్రావణి,ఆవుల లింగయ్య-చంద్రకళ దంపతులు పేర్కొన్నారు.

ఎన్ఆర్ఎస్ కళాశాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



అనుభవం కలిగిన అధ్యాపకులతో ఐఐటీ స్థాయి ఎన్ఆర్ఎస్ కళాశాలను పట్టణంలో ఏర్పాటు చేయడం అభినంద నీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.పట్టణపరిధిలోని ఎన్ఆర్ఎస్ ఐఐటీ మెడికల్ అకాడమిని బుధవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు.మెరుగైన విద్య కోసం విద్యార్థులు తల్లిదండ్రులను విడిచి దూరప్రాంతాలకు వెళ్లకుండా గ్రామీణ ప్రాంతవాతావరణంలో పట్టణంలోనే ఐఐటీ అకాడమీ ప్రారంభించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు.ఈ అకాడమీ ఏర్పాటు పట్ల ఆయన ఎన్ఆర్ఎస్ కాలేజీ యాజమాన్యాన్ని అభినందించారు.అనంతరం ఎన్ఆర్ఎస్ అకాడమీ చైర్మెన్ వడ్డెరాజేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు అన్ని సదుపాయాలతో ఎన్ఆర్ఎస్ ఐఐటీ మెడికల్ అకాడమిని స్థాపించారన్నారు.ఇప్పటికే అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పెద్దఎత్తున స్పందన ఉందని పేర్కొన్నారు.లిమిటెడ్ సీట్స్ ఉండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు అడ్మిషన్లు తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మమధుసూదన్, డాక్టర్ సుబ్బారావు, ఎన్ఆర్ఎస్ అకాడమి డైరెక్టర్ యరమాసు మనోహర్‌రెడ్డి, సెక్రెటరీ వై నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ముస్లిములకు స్వయంగా వడ్డించిన మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

ముస్లింలకు పరమ పవిత్రమైన రంజాన్ మాసం నేపథ్యంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు , మజీద్ ల వారీగా ముస్లింలకు సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొన్నారు.పట్టణంలోని 5వ వార్డ్ దురాజ్ పల్లి లో జరిగిన ఇఫ్తార్ విందు లో మంత్రి పాల్గొని మాట్లాడారు. మజీద్ ప్రాంగణం లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముస్లింలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ముస్లీం సోదరులతో కలిసి మంత్రి జగదీష్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి ముస్లిం వేషధారణలో కనిపించారు.సమాజ శ్రేయస్సు కోసం ముస్లీం సోదరులు అత్యంత కఠినంగా చేస్తున్న ఉప వాస దీక్షలు విజయవంతం అవ్వాలని, అల్లా దయ అందరికీ శుభాలు కలుగాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ బాషా మియా, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పుట్టా కిషోర్ కుమార్,రామగిరి నగేష్ , ఆసీఫ్, కరాటే సయ్యద్, రియాజ్, షాహీధ్ మౌలానా, చివ్వెంల మండల కో ఆప్షన్ దస్తగిరి, చాంద్ , జానీ పాషా, తహేర్ , రఫీ, గౌస్ ఖాన్, చోటా గౌస్, అబ్దుల్, అక్రం,అజీజ్, , ఉస్మాన్, నహీం,నజీర్, జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



కుటుంబాలను ఒకటి చేస్తున్న బలగం సినిమాప్రదర్శన

నవతెలంగాణ-నూతనకల్

గ్రామీణ, కుటుంబ నేపథ్యంలో వేణు ఎల్దండి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న బలగం సినిమాతో విడిపోయిన అనేక కుటుంబాలు ఒకటవుతున్నాయని జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి సర్పంచ్ కొంపెల్లి రామ్ రెడ్డిలు అన్నారు బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో తమ సొంత ఖర్చులతో బలగం సినిమాను ప్రదర్శింపజేశారు.,, మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంలో బలగం సినిమా ద్వారా తరతరాల నుండి విడిపోతున్న కుటుంబ సభ్యులంతా ఒక్కచోట చేరి అనురాగాలు ఆప్యాయతలను పొందుతున్నారని, సినిమా ప్రదర్శన పట్ల జెడ్ పి టి సి ని, సర్పంచిని గ్రామ ప్రజలు అభినందించే కృతజ్ఞతలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరూ ఐక్యంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-చిట్యాల



అఖిల భారత కిసాన్ సభ (రైతు సంఘం) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సందర్భంగా చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో జండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జండాను సంఘం మండల అధ్యక్షులు లడే రాములు ఆవిష్కరించారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రైతులందరూ సంఘటితంగా ఐక్యంగా ఉద్యమించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఐతరాజు నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొడ్డి అంజయ్య, లడే శ్రీను, దొడ్డి రవి, వెంకన్న, మారయ్య, లింగయ్య, జుంజ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి

ఈనెల 14న అంబేద్కర్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-దేవరకొండ



దళిత సంక్షేమంతోనే దేశాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన దళిత సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 14వ తేదీన రూ.1.60 కోట్లతో నిర్మించిన అంబేద్కర్ భవనం ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలే దేశానికి శ్రేయస్కారమని భావించటం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని నిర్మించిన సీఎం కేసీఆర్ అని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో గోపి రామ్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ వెంకటకృష్ణ, బాబు జగ్జీవన్ రావు, అంబేద్కర్ జయంతి ఉత్సవాల రాష్ట్ర కోఆర్డినేటర్ మాస భాస్కర్, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -తిరుమలగిరి సాగర్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్వాల ఐకేపీ కేంద్రన్ని అల్వాల ఎక్స్ రోడ్డు వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పాపిరెడ్డి, మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు ,జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు ,మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య , పిఏసిఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,ఏపిఎం లక్ష్మీ నారాయణ ,ఏఓ జానకి రాములు , మండల రైతు సంఘం అధ్యక్షుడు పగడాల పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-నిడమనూరు

రైతు ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెంకటాపురం ఇండ్ల కోటయ్య గూడెం గ్రామాల్లో ఐకేపీ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యపు ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, జిల్లా పిఎసిఎస్ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, ఎంపిపి బొల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్ జవాజి వెకటేశ్వర్లు, మండల అధ్యక్షులు సత్యపాల్,బొల్లం రవి, మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య,జాల పాపయ్య, సర్పంచ్ కొండ జానయ్య,ఆనంద్,లకమల మధు,భాస్కర్, శంకరయ్య,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల ధర్నా

నవతెలంగాణ-మాడుగులపల్లి

తమ న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 206 మంది మహిళ సంఘ బంధం వీవోఏలు బుధవారం మండల పరిధిలోని సంఘ బంధం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారి డిమాండ్ వినతి పత్రాన్ని ఏపిఎం నిజాముద్దీన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీఈఆర్పీ ఉద్యోగులుగా గుర్తించి ప్రతి నెల 26,000 రూపాయలు గౌరవ వేతనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షురాలు కప్పల లక్ష్మి, మాడుగులపల్లి అధ్యక్షులు జల్ల పుష్ప, కార్యదర్శి చిట్యాల దానేలు, కోశాధికారి తండు సైదమ్మ ఉపాధ్యక్షురాలు తుంగతుర్తి యాదమ్మ సంయుక్త కార్యదర్శి చిలకమర్రి జ్యోతి, వివిధ గ్రామాల సంఘ బంధం వివోఏలు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండలం బార్ బాయిల్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల వెంకన్న తల్లి సముద్రాల లక్ష్మమ్మ మృతి బాధాకరమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నాయకులు అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మమ్మ మృతి ఎంతో బాధాకరమని అన్నారు వీరి వెంట దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ వి దేవేందర్ నాయక్ ,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ దసురు నాయక్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ రాంబాబు నాయక్, మాడుగుల యాదగిరి, ఎలిమినేటి సాయి, కాశయ్య తులసి రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న వలసలు

- ఖాళీ అవుతున్న కాంగ్రెస్, బీజేపీలు
- ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం కుర్మేడ్ గ్రామానికి చెందిన నల్లగొండ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన అండెకార్ వెంకటేష్, టీడీపీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కానుగుల ఆనంద్, మాజీ ఎంపీటీసీ సోమప్ప, పెద్దిరాజు, కాంగ్రెస్ నేత తీరేటిపల్లి శేఖర్‌తోపాటు 150మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్, బీజేపీలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బీసీ సెల్ అధ్యక్షులు అండెకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, నాయకులు నాదిరి రమేష్, నాదిరి శ్రీశైలం, మాస భాస్కర్, యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-కట్టంగూర్



రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఐటిపాముల, కట్టంగూరు, ఈదులూరు, మునుకుంట్ల కలిమెర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి,తహసీల్దార్ దేశ్యా నాయక్,ఎంపీడీవో పొరెల్ల సునీత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈదులూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చెక్కులను పంపిణీ చేశారు. 155 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలో బుధవారం పిఏసిఎస్ తిప్పర్తి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం మాడుగులపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పాశం సంపత్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వేములపల్లి జెరిపోతుల రాములు గౌడ్, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పోకల రాజు, నాయకులు సోదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెన్న శ్రవణ్ కుమార్ రెడ్డి, కట్ట సిద్దార్థ రెడ్డి, నరేందర్ రెడ్డి, రవి, ఏడుకొండలు, వివేక్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు కార్మికులు సంఘటితం కావాలి

నవతెలంగాణ-నిడమనూరు



ఈ నెల 17న జరిగే విద్యుత్ కార్మికులు సమ్మెకు సిద్ధంగా ఉండాలని మిర్యాలగూడ డివిజన్ జెఏసి నాయకులు జానయ్య పిలుపునిచ్చారు. బుధవారం నిడమనూర్ సెక్షన్ కార్యాలయం వద్ద జేఏసీ నాయకులు, కార్మికులతో కలిసి సమ్మెకు సంబంధించి వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ ఉద్యోగులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్రానికి 24 గంటలు విద్యుత్తు సరఫరా అందించేందుకు కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఈనెల 16 లోపల పిఆర్సి ప్రకటించకపోతే 17న సమ్మెకు వెళ్లడం ఖాయమని దీనికి పూర్తి బాధ్యత మేనేజ్మెంట్ వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, రహీం గౌస్ పాషా, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి ఎస్సైగా సైదబాబు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్ పల్లి ఎస్సైగా డీ. సైదబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రామకృష్ణ నల్లగొండ స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సైదా బాబు మాట్లాడుతూ మండలంలోని ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతో నేరాలను అదుపు చేసేందుకు కృషి చేయనున్నట్లు చెప్పారు. మండలంలో శాంతిభద్ర లు పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.



'దేశమంతా తెలంగాణ వైపు చూస్తుంది'

నవతెలంగాణ-చండూరు

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి దేశ మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం చండూర్ మండలంలోని బంగారిగడ్డ, పుల్లల, ధోనిపాముల, కొండాపురం ఎంపీటీసీల పరిధిలో గల గ్రామాల బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయసమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాలుగు నెలల క్రితం జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎంపీపీ పల్లి కళ్యాణి, మున్సిపల్ చైర్ పర్సన్ తో కల వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం మాధవి వెంకటరెడ్డి, కౌన్సిలర్ కోడి వెంకన్న, రాష్ట్ర నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, మునగాల నారాయణరావు, మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, ఎత్తపు మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్ రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అధికారులు సమన్వయంతో పని చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గ్రామాలలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బాలరాజు రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామాల్లో వేసవికాలంలో త్రాగునీటి సమస్య, విద్యుత్, ఉపాధి హామీ పనులు జరిగే విధంగా చూడాలని గ్రామంలో నెలకొన్నటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు మండల ఆఫీసుకు వివరాలను పంపాలని అన్నారు. అగ్రికల్చర్ అధికారులు అగ్రికల్చర్ సాగు విధానం పైన నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామాల్లోకి వెళ్లి ప్రతి రైతుకు అగ్రికల్చర్ లో పామాయిల్ సాగు చేసే విధంగా రైతులకు సలహాలు సూచనలు అందించాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యులు సిరాజ్ ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురైతున్నాయని రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రభుత్వ భూమి ఉన్నచోట నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం ఇవ్వాలని అన్నారు లేనియెడల ధర్నాలు చేస్తామని హెచ్చరించారు అదేవిధంగా చెన్నంపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేసినటువంటి అభివృద్ధి పనులకు బిల్లులు సకాలంలో రావటం లేదని గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రతి నెల గ్రామ పంచాయితీలకు సంబంధించినటువంటి రికార్డు బిల్లును వివరాలను పత్రికల రూపంలో మాకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు ,ఎంపిటీసీలు , గ్రామపంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ పైపులైన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-దామరచర్ల

కృష్ణపట్టి ప్రాంత రైతుల చిరకాల స్వప్నమైన కేశవాపురం-కొండ్రపోల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా దామరచర్ల మండలంలోని మంగల్ దుబ్బ తండా శివారులో మూసీ వద్ద నూతన పైపులైన్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మెన్ డీ.నారాయణ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు వీరకోటిరెడ్డి, జడ్పీటీసీ లలిత-హతిరం, ఎంపీపీ నందిని-రవితేజ, బాలాజీ నాయక్ సర్పంచ్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-దామరచర్ల

దామచర్ల మండలం తేటేకుంట ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రారంభించారు. వీటితోపాటు దామరచర్ల బెట్ట తండా, కొండ్రపోల్, పర్తా నాయక్ తండలలో కూడా ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నందిని రవితేజ, రైతు సమన్వయ సమితి దామచర్ల అధ్యక్షులు వీర కోటిరెడ్డి, డిఎంసిఎస్ వైస్ చైర్మెన్ నారాయణరెడ్డి, సర్పంచి నాగలక్ష్మి సత్యనారాయణ, జెడ్పీటీసీ లలిత హాథిరామ్, దామచర్ల కమ్యూనిటీ కోఆర్డినేటర్ శంకర్ శ్రీను, ఏఈఓ రమేష్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అన్నారు. అడవిదేవులపల్లి మండల పరిధిలోని గొన్యా తండా, మొల్కచర్ల గ్రామపంచాయతీలలో బుధవారం ఐకేపీ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సేవ్యనాయక్, మొల్కచర్ల సర్పంచ్ పెరుమాళ్ళ శ్రీనివాస్, అడవిదేవులపల్లి మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, మాజీ ఎంపీటీసీ మెగావత్ సుమన్, గోన్యాతండా సర్పంచ్ పాతులోత్ స్వామి, చాంప్లా తండా సర్పంచ్ ఆంగోత్ బాల, అధికారులు ఎంపీడీవో షరీఫ్, ఎమ్మార్వో రఘు, వ్యవసాయ అధికారి అర్చన, ఏఈఓ మహేష్, గోన్యా తండా పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు శిరందాసు సత్య నారాయణ పది రోజులు క్రితం మరణించారు. బుధవారం ఆయన దశదినకర్మ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వేలాద్రి, రాజశేఖరరెడ్డి, నాంపల్లి హన్మంత్, సంజీవ, యాదయ్య, కొండయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం నిరుపేద కుటుంబానికి చెందిన గుండ్లపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దహన సంస్కార ఖర్చులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



'కవి' కి సన్మానం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిట్యాలశాఖ గ్రంథాలయంలో చిట్యాల పట్టణానికి చెందిన జర్నలిస్టు, కవి, మిర్యాల ప్రకాశ్‌ను శాఖ గ్రంథాలయ కార్యదర్శి అనిల్ కుమార్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ దాసరి నరసింహ బుధవారం సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రంథాలయ సంస్థ ఉన్నతాధికారులు ఇచ్చిన మౌఖిక ఆదేశాల మేరకు స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాల ప్రకాష్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిట్ట చంద్రకాంత్, గంట శ్రీనివాస్ రెడ్డి, , ఆవుల ఆనంద్, సిల్వేరు యాదగిరి, వెలిమినేటి రవీందర్‌రెడ్డి, రెముడాల మధు, శంకర్, సకినాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నల్లగొండలో దొంగల ముఠా హల్‌చల్

- సీసీ కెమెరాల్లో రికార్డైన దొంగల ముఠా కదలికలు
- రాత్రి వేళల్లో మారణాయుధాలతో సంచారం
- అంతర్రాష్ట్ర దొంగల ముఠాగా అనుమానం

నవతెలంగాణ-నల్లగొండ



నల్లగొండ జిల్లాలో మంగళవారం రాత్రి దొంగల ముఠా హల్చల్ చేసింది. మరణాయుధాలతో పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో ఉన్న మూడు కాలనీలలో సంచారం చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాల గూడ రోడ్ లోని లక్ష్మి నివాస్ అపార్ట్మెంట్, బృందావన కాలనీ, విశ్వనాధ కాలనీలలో నలుగురు సభ్యుల దొంగల ముఠా మంగళవారం అర్ధ రాత్రి సంచరించింది. లక్ష్మి నివాస్ అపార్ట్మెంట్‌లో.. కమ్యూనిటీ హాల్, జీ8 ఫ్లాట్‌ల తాళాలు పగలగొట్టారు. ఫస్ట్ ఫ్లోర్ మొత్తం తిరిగారు. నాలుగు ఇళ్లకు తాళాలు పగలగొట్టి వెళ్లారు. అలాగె పక్కనే ఉన్న రెండు కాలనీల్లో దొంగలు తిరిగారు. రాత్రి మాత్రం నలుగురు దొంగల ముఠా సభ్యులు ఓ బస్త సంచిలో కత్తులు, కట్టర్లు తీసుకోని వచ్చారు. వాటితోనే డోర్ లాక్ కట్ చేశారు. కొద్ది రోజుల కిందట అపార్ట్మెంట్ పక్కన ఉన్న కాలనీలో ఓ ఇంట్లో దొంగలు పడి నగదు, బంగారం ఎత్తుకెళ్ళారు. అంతర్ రాష్ట్ర సంచారం చేస్తున్నట్లుగా పోలీసుల అనుమానిస్తున్నారు. ఇక పోతే దొంగల ముఠా సంచరించిన ఘటన ఆయా కాలనీలో ఉన్న సీసీ కెమెరాలలో రికార్డు అయ్యాయి. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా దొంగలను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, అనుమానిత వ్యక్తులు సంచరించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు పేర్కొన్నారు.



ఉపాధి హామీ పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఉపాధి హామీ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. బుధవారం దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం బిల్లులు, ఈ సంవత్సరం ఐదు వారాల నుంచి కూలీలు పనులు చేస్తున్నప్పటికీ వేతనాలు రావడం లేదని కూలీలు వాపోయారు. కూలీలకు వేతనాలు రాకపోవడంతో ఉపవాసాలు ఉండాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఫోటోలు అప్లోడ్ చేయాలన్న కేంద్ర ప్రభుత్వ విధానం సరైనది కాదని విమర్శించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామలయ్య పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఎన్. పాండు, కార్యదర్శిగా అత్తిరామ్, కమిటీ సభ్యులు దీప్లా, శంకర్ ,శ్రీను, చందర్, గే మా, చిట్టి, నాగలక్ష్మి, బుజ్జి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధర పొందాలని దేవరకొండ శాసన సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో, అంగడిపేట స్టేజి, ఘణపురం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర రూ.2060 పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వై.వల్లపరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఆర్.పాండు, సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచులు, ఏంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతి హాస్పిటల్స్ సమీపంలో గల భారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఐఐటీ (వెలోసిటీ) నీట్ (వెలోసిటీ) నిర్వహించిన ప్రతిభా పరీక్షలలో జిల్లాస్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. పాఠశాల చెందిన ఎస్‌కే. నాయబ్, ఎండీ. ఆసిఫా, ఎండీ. సాదాబ్, మోక్ష విద్యార్థులు ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించడంతో బుధవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్‌ల చేతుల మీదుగా సిల్వర్ మెడల్ సర్టిఫికెట్లను బహుకరించి అభినందించారు. ఈ విజయానికి సహకరించిన పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఖాన్, డీన్ చాందిని ర్యాంకులకు కారకులైన ఉపాధ్యాయులకు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలను పాఠశాల యజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, బీఆర్ఎస్ నాయకులు అమృతం, సత్యం పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రేపు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవన్‌లో మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వనస్థలిపురం హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌లో కలవడం సంతోషం

నవతెలంగాణ-చింతపల్లి

బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేసి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేరడం చాలా సంతోషంగా ఉందని అండేకర్ వెంకటేష్ బుధవారం బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా తెలిపారు. దేశ చరిత్రలో భాగంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఏకై వ్యక్తి కేసీఆర్ నాయన ఉన్నారన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలెవ్వరూ అధైర్యపడొద్దు

నవతెలంగాణ-చండూర్



కాంగ్రెస్ పార్టీఅధిష్టానం మేరకే ఆలోచించి టికెట్ ఇస్తుందని, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దని కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ అన్నారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధిష్టానం మునుగోడు టికెట్టు ఎవరికిస్తే వారికి పని చేయడానికి మునుగోడు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉందని తెలిపారు. అంతేగాని గ్రూపు రాజకీయాలు చేయవద్దని, ఆలా చేయడం వలన కార్యకర్తలు మనో భావాలు దెబ్బతింటున్నాయని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బురుకల బిక్షం కురుపాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఎగ్జామినర్స్‌కి రెమ్యూనరేషన్ పెంచాలి'

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ ఎగ్జామినర్స్‌కి ఇస్తున్న రెమ్యూనరేషన్, టీఏ, డీఏలు పెంచాలని తెలంగాణ ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) ఆధ్వర్యంలోనల్లగొండ జిల్లా లోని ప్రతీక్‌రెడ్డి జూనియర్ కాలేజ్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఐఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ ఏ.విజయ్ కుమార్



మాట్లాడుతూ ప్రయివేట్ లెక్చరర్స్ కూడా సీనియారిటీ ప్రకారం చీఫ్ ఎగ్జామినర్స్‌గా కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కే. ప్రభాస్ , వెంకన్న, శీను, హమీద్, వెంకటాచారి, నరేష్, కృష్ణ, సైదులు, రఘునందన్, ప్రభాకర్, నరేందర్ తదితరులు ఉన్నారు.